## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قَالَ هٰذَا رَحْمَةٌ مِّنْ رَّبِّيْ ۚ
فَإِذَا جَآءَ وَعْدُ رَبِّيْ جَعَلَهٗ دَكَّآءَ ۚ
وَكَانَ وَعْدُ رَبِّيْ حَقًّا

అనువాదం: అతడిట్లనెను. " నా ప్రభువు అనుగ్రహమిది. నా ప్రభువు వాగ్దానము వచ్చినప్పుడు దానిని అతడు ముక్కలు ముక్కలు చేసివేయును. నిశ్చయముగా నా ప్రభువు వాగ్దానము సత్యమైనది."

**( కఅఫ్: 99)**


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ   نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ   وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **8**

సంచిక : **48**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**30 నవంబర్ 2023 క్రీ, శ. 15 జమాది ఉల్ అవ్వల్ 1445 హి,ఖ.**

**30 నబువ్వత్ 1402 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمْرِهٖ وَاَمْرِهٖ

**దేవుని ప్రాణుల పట్ల సానుభూతి చూపడానికి మరియు వారితో మర్యాధగా వ్యవహరించడానికి ఎక్కువ భాగపు ధనమును ఖర్చు చేయవలసిన అవసరం ఉంటుంది. పైగా వారసులు మరియు దేవుని ప్రాణుల పట్ల సానుభూతిని చూపడం కూడ విశ్వాసంలోని ఒక భాగమే అవుతుంది.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

### దైవ మార్గంలో ఖర్చు చేయు ప్రాధాన్యత.

నేను మరల అసలు విషయం వైపు వస్తూ మీకు తెల్పు విషయమేమనగా, ధనవంతులు మరియు సంపన్నులు చాలా బాగుగా ధార్మిక సేవ చేయవచ్చును. అందుకే అల్లాహ్ తాలా **మిమ్మా రజఖ్నాహుం యున్ఫిఖూన్** (బఖ్రాహ్:4) ధర్మ నిష్టాపరుల సుగుణాలలో ఒక భాగంగా పేర్కొన్నాడు. ఇక్కడ ధనానికి ఎలాంటి ప్రత్యేకత లేదు. అల్లాహ్ తాలా ఎవరికి ఎలాంటి ప్రత్యేకతను అనుగ్రహించిన కూడ దానిని అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయవలెను. మానవుడు తమ తోటి సమాజం పట్ల సానుభూతి పరుడిగా మరియు సహాయకుడిగా మారవలెను అనునదే దీని ఉద్దేశం. అల్లాహ్ తాలా యొక్క ధర్మశాస్త్రము కేవలం రెండు అంశాలపైనే ఆధారపడి ఉన్నది. మొదటి అంశం అల్లాహ్ తాలా ఆదేశాలను గౌరవించడం మరియు అల్లాహ్ యొక్క ప్రాణకోటి పట్ల కరుణతో వ్యవహరించడం. కావున **మిమ్మా రజఖ్నాహుం యున్ఫిఖూన్** లో మానవ జాతిపట్ల ఈ కరుణా దృక్పథంను గూర్చియే బోధించడం జరిగింది. ధార్మిక సేవ కోసం సంపన్నులకు గొప్ప గొప్ప అవకాశాలు లభిస్తుంటాయి.

ఒకసారి మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు డబ్బు కావలసి వచ్చింది అని తెలుపగా హజ్రత్ అబూబకర్ రజి యల్లాహ్ తాలా అన్హు తమ ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తాన్ని కూడ తీసుకవచ్చారు. హుజూర్ (స) ఓ అబూబకర్ ! ఇంట్లో ఏమైన మిగిల్చి వచ్చావా? అని అడిగారు. అందుకు అల్లాహ్ మరియు అతని ప్రవక్త నామమును వదిలి వచ్చాను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి సగం ధనమును తీసుకవచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఉమర్! ఇంట్లో ఏమైన మిగిల్చి వచ్చావా? అని అడిగారు. అందుకు సగం ధనమును వదిలి వచ్చానని సమాధానం ఇచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా తెలిపారు. అబూబకర్ మరియు ఉమర్ల ఆచరణలో ఉన్నటు వంటి వ్యత్యాసమే వారి స్థాయి, స్థోమతలో ఉన్నది.

ప్రపంచంలో మానవుడు ధనమును ఎక్కువగా ప్రేమిస్తాడు. అందుకే కలలకు అర్థంను తెల్పునట్టి పుస్తకములో " ఒకవేళ ఎవరైన తన గుండెను తీసి ఇతరులకు ఇచ్చినట్లుగా కల చూసినచో దాని అర్థం అతడు ధనమును ఇచ్చును " అని లిఖించబడియున్నది. ఈ కారణం చేతనే నిజమైన నిష్టాపరత మరియు విశ్వాస పటిష్టతను పొందడం కోసం **లన్ తనాలూల్ బిర్ర హత్తా తున్ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్** (ఆలే ఇమ్రాన్:93) అని పేర్కొన్నాడు. అనగా మీరు మీకు ప్రీతిగాంచిన వాటిని ఖర్చు చేయనంత వరకు మీరు నిజమైన పుణ్యఫలమును ఏ మాత్రము పొందలేరు. ఎందుకనగా దేవుని ప్రాణుల పట్ల సానుభూతి చూపడానికి మరియు వారితో మర్యాధగా వ్యవహరించడానికి ఎక్కువ భాగపు ధనమును ఖర్చు చేయవలసిన అవసరం ఉంటుంది. పైగా వారసులు మరియు దేవుని ప్రాణుల పట్ల సానుభూతిని చూపడం కూడ విశ్వాసంలోని ఒక భాగమే అవుతుంది. ఈ భాగం లేకుండా విశ్వాసం పరిపూర్ణతకు మరియు పటిష్టతకు చేరుకోలేదు. మానవుడు త్యాగాలు చేయనంత వరకు, ఇతరులకు ప్రయోజనాలను ఎలా చేకూర్చగలడు.

**(7వ పేజిలో చదువుము )**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మీరు దారుల హక్కులను చెల్లించండి.

(2465) హజ్రత్ అబూ సయీద్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. హుజూర్ (స) ఇలా తెలిపారు: చూడండి! దారిలో కూర్చొవద్దు. అందుకు అనుచరులు "మాకు గత్యంతరం లేదు కదా!. దారిలోనే మేము కూర్చొవలసి ఉంటుంది. అక్కడే మేము పరస్పరం మాట్లాడు కుంటాము. " అని విన్నవించు కున్నారు. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒకవేళ మీరు దారులనే వ్యాపార స్థావరాలుగా మార్చుకోదలచినచో మీరు దారుల హక్కులను చెల్లించండి. అందుకు అనుచరులు " దారుల హక్కులు ఏమిటి? " అని విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు. " మీరు నేలవైపే చూడండి. ఇబ్బంది కల్గించే వస్తువులను దారిలో నుండి తీసివేయండి. ఎవరైన సలాం తెల్పినచో జవాబు ఇవ్వండి. మంచిని మాట్లాడండి. చెడు గురించి ఏ మాత్రం మాట్లాడు కోవద్దు. **(సహి బుఖారి, కితాబుల్ మజాలిమ్, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్).**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహత్యముల స్థాయికి మూసా (అ) మహత్యములు చేరుకోలేవు.**
**హజ్రత్ మూసా (అ) తొందరపాటుతో ప్రశ్నించేవారు, కాని హుజూర్ (స) మౌనంగా సమాధానం కోసం ఎదరు చూసేవారు.**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు గారు కఅఫ్ అధ్యాయానికి చెందిన 68 వ సూక్తి **ఖాల ఇన్నక లన్ తస్తతీఅ మ ఇయ సబ్ర** ను విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు.

ఈ సూక్తిలో కూడ నిజానికి లన్ తరాని సూక్తికి చెందిన అంశమునే ప్రస్తావించడం జరిగింది. అనగా ముహమ్మద్ (స) మహత్యముల స్థాయి వరకు మూసా (అ) మహత్యములు చేరు కోలేవు. ఆపై మరల ముహమ్మద్ (స) సమాజం యొక్క సహనం ఒక స్థాయిలో ఉండగా, మూసా (అ) సమాజం యొక్క సహనం మరొక స్థాయిని కల్గి యున్నది. ఏయే ఏయే ఇబ్బందులను, కష్టాలను ముసల్మానులు ఎదుర్కొన్నారో ఆయా కష్టాలను, ఇబ్బందులను మూసా (అ) సమాజం చూసి స్థబ్ధతతో ఉండి పోయింది. పైగా ఈ సూక్తిలో సూచించిన మరొక విషయమేమనగా, మసీహ్ సమాజీకులు చాలా కాలం వరకు కష్టాలను, ఇబ్బందులను భరించినప్పటికి అవి కేవలం శారీరక పరమైనవి మాత్రమే గాని విజ్ఞాన పరమైన సమస్యలు కావు. విజ్ఞాన పరమైన సమస్యలను వారు ఎదుర్కొనలేక పోయారు. అందుకే మసీహ్ (అ) స్వయముగా ఈ విషయాన్ని అనగా నా స్థాయిని ఎవరు గుర్తించలేకపోయారు అని వాపోయారు. చివరికి ఇంజీల్లో కూడ ఈ విధముగా లిఖించబడి యున్నది. అనగా మసీహ్ (అ) తన ఫలస్తీన్ జీవితపు చివరి సంవత్సరం అనగా సిలువ వేయబడు ఘటన సమీపించి నప్పుడు వారు తమ అత్యంత నమ్మకస్థుడైన శిష్యుడు పిత్రస్ను ప్రజలు నన్ను ఏ విధముగా అర్థం చేసుకున్నారు? అని అడిగారు. అందుకు ఆ శిష్యుడు " నేను మిమ్ములను మసీహ్గా భావిస్తున్నాను" అని తెలుపగా వారు చాలా సంతోషించారు. (మత్తయి, భాగం 16, వచనం 18,19) (7వ పేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఏదేని పదవిని గాని, ప్రజల వ్యవహారాలను చక్కబెట్టు స్థాయిని మీకు అప్పగించినచో లేదా ప్రజల యోగక్షేమాలను చూడదానికి నియమించ బడినచో ఇవన్నియు న్యాసములే అనబడుతాయి.

ఎన్నికల సమయంలో సన్నిహిత సంబంధాలు గాని లేదా బంధుత్వంను గాని చూడకూడదు. కొన్ని సందర్భాలలో కొంత మంది పదవి దారులు కేంద్రం నుండి లేదా వర్తమాన ఖలీఫా నుండి ప్రత్యక్షముగా నియమించబడుతారు. ఆయా వ్యక్తుల పుర్వాపరాలను చూసిన తరువాత ఆయా పదవికి ఉత్తములైన వారిని నియమించడానికి ప్రయత్నిస్తుంటారు. కాని కొన్ని సందర్భాలలో అంచనా కూడ తప్పుతుంది.

ఏది ఏమైనప్పటికి తాను పదవి దారుడు కావలనే ఆకాంక్షతో సేవా ముసుగులో ముందుకు వచ్చే వారిని పదవి దారులుగా ఎన్నుకోబడకుండా అన్ని రకాలుగా జాగ్రతలు తీసుకోవడం జరుగుతుంది. అయినా కూడ ఒకవేళ అలాంటి వ్యక్తిని పదవి దారుడిగా జమాఅత్ సభ్యులు ఎన్నుకున్నప్పటికి అతని పుర్వాపరాలను పరిశీలించి కేంద్రం గాని లేదా వర్తమాన ఖలీఫా గారు గాని అతనికి ఆ పదవిని ఇవ్వకుండా తిరస్కరించవచ్చును.

కొన్ని చోట్ల అన్సారుల్లాహ్, ఖుద్దామ్ మరియు లజ్నా ఉపశాఖల ఎన్నికలు జరుగనున్నాయి. కావున ఈ ఉపశాఖలకు చెందిన సభ్యులు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఎవ్వరైన తమ మజ్లిస్ నుండి ఎన్నిక సభ్యుడిగా ఎన్నుకోబడినచో వారు అల్లాహ్ తాలా ఆదేశానికి అనుగుణముగా తమ ఓటును వేయాలి. మరియు దుఆ తరువాత తమ దృష్టిలో న్యాయబద్ధమైన వ్యక్తికి సిఫారిస్సు చేస్తూ అనుమతి కోసం వర్తమాన ఖలీఫా గారికి పంపించవలెను.

కావున ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేనగా, పదవి దారులు తమ నడవడికను చక్కదిద్దుకోవలెను. ప్రత్యేకించి జమాఆఅత్‌కు అమీర్‌లు, సదర్‌లు, శిక్షణా కార్యదర్శులు, మిగిలిన శాఖల వారు కూడ తమ నడవడికను చక్కదిద్దు కోవలెను. అంతేగాని మిగిలిన శాఖల వారు మేము ఎలా ఉన్న నడుస్తుంది అనే భ్రమలో ఉండకూడదు.

అనగా పదవి దారులు. ఇందులో పదవి దారులు కూడ ఉన్నారు. వారు కూడ పర్యవేక్షకులే. ప్రతి ఒక్కరిని వారి ఆధీనంలో ఉన్న వారిని గూర్చి ప్రశ్నించడం జరుగుతుంది. రిఆయా అనగా పెత్తనం చెలాయించబడే ప్రజలు కాదు. ఇతరులకు సహాయం అందించుటకు, చక్కదిద్దుటకు, వారి ప్రయోజనాలను వారికి అందించడం కోసం బాధ్యతలు అప్పగించబడినవారు.

ప్రతి పదవి దారుడు ప్రత్యేకించి ఎవరిపైనైతే జమాఅత్ సభ్యుల అవసరాలను తీర్చు బాధ్యత ఉన్నదో వారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఒకవేళ వారు వారి బాధ్యతలలో నిర్లక్ష్యమును వహించినచో ప్రజల హక్కులను చెల్లించనిచో వారు వారి బాధ్యతల పట్ల మోసకారి తనంగా వ్యవహరించిన వారిగా మారడమే కాకుండా అల్లాహ్ తాలా యొక్క కోపానికి గురి అవుతారు.

ప్రతి పదవి దారుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా మనం మనలో ఆధ్యాత్మిక సౌందర్యాన్ని ఏర్పర్చుకోవాలి. పదవి దారులమైన మనమే అందరి కంటే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలకు ఉద్దేశపరులం.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 18 ఆగష్టు 2023 ( 18 వఫా 1402) హదీఖతుల్ మహ్దీ ఆల్టన్, హెంపషైర్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో **"ఇన్నల్లాహ యఅమురుకుమ్ అన్ తుఅద్దూల్ అమానాతి ఇలా అహ్లిహా (అన్నిసా:59) అనగా నిశ్చయముగా మీరు న్యాసాలను వారి అర్హుల వరకు చేర్చండి అని ఆదేశిస్తున్నాడు"** అని పేర్కొన్నాడు. అదే విధముగా ఒక హదీస్‌లో ఇలా గలదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏదేని పదవిని గాని, ప్రజల వ్యవహారాలను చక్కబెట్టు స్థాయిని మీకు అప్పగించినచో లేదా ప్రజల యోగక్షేమాలను చూడదానికి నియమించ బడినచో ఇవన్నియు న్యాసములే అనబడుతాయి. (సహి ముస్లిం, కితాబుల్ అమారతు బిఘైరి జరురతి, హదీసు 4719)

ఈ కోణంలో చూసినచో మన జమాఅత్ వ్యవస్థలో ఉన్నటు వంటి ప్రతి పదవి దారుడు లేదా సేవకుడు వారివారికి అప్పగించిన బాధ్యతల దృష్ట్యా అవి కూడ న్యాసములే అనబడుతాయి.

మన జమాఅత్‌లో జమాఅత్ వ్యవస్థ పరంగా అన్ని స్థాయిలలో మనం మన పదవి దారులకు ఎన్నుకుంటాము. క్రింది స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు మరియు జాతీయ స్థాయి వరకు కూడ ఎన్నుకుంటాము. అదే విధముగా కేంద్రములో కూడ ఉపశాఖలను చూసినా కూడ వాటిలో ఈ క్రమపద్దతిలోనే నియామకాలు జరుగుతుంటాయి. కేంద్రీయ వ్యవస్థ, ఉపశాఖల వ్యవస్థ రెండింటిలో క్రింది స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు పదవి దారులను నియమించడం జరుగుతుంది. సాధారణముగా ఈ నియామకం ఎన్నికల ఆధారంగా ఉంటుంది. కావున అల్లాహ్ తాలా ఆదేశం మేరకు అనగా మీరు పదవి దారులను నియమించునప్పుడు బాహ్యముగా కూడ మీ దృష్టిలో ఆయా పదవికి అర్హులైన వారిని, ఉత్తములైన వారిని, తమ బాధ్యతలను నెరవేర్చు స్థోమతను కల్గియున్న వారిని ఎన్నుకొన వలెయును.

ఎన్నికల సమయంలో సన్నిహిత సంబంధాలు గాని లేదా బంధుత్వంను గాని చూడకూడదు. కొన్ని సందర్భాలలో కొంత మంది పదవి దారులు కేంద్రం నుండి లేదా వర్తమాన ఖలీఫా నుండి ప్రత్యక్షముగా నియమించబడుతారు. ఆయా వ్యక్తుల పుర్వాపరాలను చూసిన తరువాత ఆయా పదవికి ఉత్తములైన వారిని నియమించడానికి ప్రయత్నిస్తుంటారు. కాని కొన్ని సందర్భాలలో అంచనా కూడ తప్పుతుంది. లేదా పదివి చేతికి అందిన తరువాత ఆయ వ్యక్తుల వ్యక్తిత్వం మారిపోతుంది. ఒక పదవి దారుడిలో ఉండవలసిన వినయం, కృషి, న్యాయబద్ధత స్ఫూర్తి వారిలో కనిపించదు. అలాంటప్పుడు అట్టి వ్యక్తి యొక్క బాధ్యత అతనిపై నే ఉంటుంది కాని ఎన్నుకునేవారిపై కాదు. మొత్తానికి మనం మనకంటే ఉత్తములైన వారిని దుఆల సహాయంతో ఎన్నుకోవడానికి పూర్తి స్థాయిలో ప్రయత్నించాలి.

ఏది ఏమైనప్పటికి తాను పదవి దారుడు కావలనే ఆకాంక్షతో సేవా ముసుగులో ముందుకు వచ్చే వారిని పదవి దారులుగా ఎన్నుకోబడకుండా అన్ని రకాలుగా జాగ్రతలు తీసుకోవడం జరుగుతుంది. అయినా కూడ ఒకవేళ అలాంటి వ్యక్తిని పదవి దారుడిగా జమాఅత్ సభ్యులు ఎన్నుకున్నప్పటికి అతని పుర్వాపరాలను పరిశీలించి కేంద్రం గాని లేదా వర్తమాన ఖలీఫా గారు గాని అతనికి ఆ పదవిని ఇవ్వకుండా తిరస్కరించవచ్చును. ఈ విధానము కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలకు అనుగుణంగానే ఉన్నది. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఇద్దరు వ్యక్తులు వచ్చి మాకు ఫలాన ఫలాన పనులను అప్పగించండి, మేము ఆయా పనులకు అర్హులము అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏదేని పనికి నేనే ఎవరినైన నియమించినచో అల్లాహ్ తాలా అట్టి వ్యక్తికి సహాయంను అందిస్తాడు. ఎవరైతే ఆకాంక్షతో స్వయముగా ముందుకు వచ్చి పనిని అప్పగింప జేసుకుంటారో వారికి అల్లాహ్ తాలా నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందవు.

(సహి బుఖారి, కితాబుల్ అహ్కామ్, బాబ్‌మన్‌లం యసాల లి అమారతు ఇఆన అల్లాహు అలైహి హదీస్ 7146) సహి బుఖారి, కితాఉల్ అహ్కామ్, బాబ్ మా యక్రే మినల్ హర్స్ అలాల్ అమారతి హదీస్ 71149)

అలాంటి వారి పనులు సఫలీకృతం కావు. అందుకే ఎన్నడు కూడ పదవిని ఆకాంక్షిస్తూ పదవి దారుడిగా ఎన్నుకోబడుటకు ప్రయత్నించకూడదు.

ఆం ధార్మిక సేవ చేయాలనే ఉత్సాహం తప్పకుండా ఉండాలి. నాకు అవకాశం లభించినచో నేను సేవ చేస్తాను అని ఆలోచించాలి. ఆ సేవ ఏ రూపంలో లభించిన కూడ దానిని నెరవేర్చుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించవలెను. అంతేగాని పదవి ఆకాంక్షించడం, ఏదేని శాఖకు పర్యవేక్షుడిగా నియమించబడాలని, అందుకోసం ఆకాంక్షించడం సరైనది కాదు.

ఆం సేవాదృకృథం తప్పకుండా ఉండాలి. అది ఏ విధమైన సేవ అయినా కూడ చేయాలి. ఇది సరైన స్ఫూర్తి అనబడుతుంది.

కావున ఈ విషయాలను పదవి దారులను ఎన్నుకునే వారు కూడ ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఖుర్ఆన్ కరీం ఆదేశాలను, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను ఎల్లప్పుడు మన ముందుంచుకోవాలి. దుఆ చేసిన తరువాత జమాఅత్ సేవకు మీ దృష్టిలో ఎవరైతే ఉత్తములో వారిని మాత్రమే ఎన్నుకోవాలి. ఇక రెండవ విషయమేమనగా ఒకవేళ ఎవరైన ఏదేని పదవి పట్ల ఆకాంక్షను కల్గియున్నచో జమాఅత్ వ్యవస్థ లేదా ఎన్నికల కమిటి అలాంటి వారిని ప్రోత్సహించ కుండ చూసుకోవాలి. ఆపై ఎన్నుకునేవారు న్యాయబద్ధతను దృష్టియందుంచుకొని ఎన్నుకునే హక్కును వినియోగించాలి.

సాధారణముగా జాతీయ, కేంద్ర స్థాయిలో పదవి దారులను ఎన్నుకునే టప్పుడు ఎన్నికల ఫలితాలను, అభ్యర్థులను గూర్చిన అభిప్రాయాలను కూడ వర్తమాన ఖలీఫాకు పంపడం జరుగుతుంది. ఆపై ఎక్కువ ఓట్లు పడిన వ్యక్తికి బాధ్యతలు అప్పగించాలా? లేదా తక్కువ ఓట్లు పడిన వ్యక్తికి బాధ్యతలు అప్పగించాలా? అనే విషయంలో వర్తమాన ఖలీఫాగారికి పూర్తి హక్కు ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఎక్కువ ఓట్లు వచ్చిన వ్యక్తిని గూర్చిన కొన్ని వ్యవహారాలను గూర్చిగాని, నడవడికను గూర్చిగాని కేంద్రానికి, ఖలీఫాకు తెలిసి ఉంటుంది. ఆయా విషయాలు సాధారణ మానవులకు తెలిసి ఉండవు. కావున ఎక్కువ ఓట్లు వచ్చినవ్యక్తినే పదవి దారుడిగా నియమించాలనే తప్పనిసరి అనే నిబంధన ఏది లేదు.

అదే విధముగా ఒక దేశంలోని జమాఅత్‌ల ఎన్నికల విషయానికి వచ్చినచో వాటిలో నిబంధనలను అనుసరించి కేంద్రీయ వ్యవస్థయే నియామకం చేస్తుంది. ఒకవేళ ఏదేని మార్పు చేయాలనుకున్నచో వర్తమాన ఖలీఫానుండి అనుమతిని తీసుకుంటుంది. సాధ్యమైనంత వరకు మంచిగా జమాఅత్ సేవ చేయు వ్యక్తులనే పదవి దారులనే నియమించాలని పూర్తి స్థాయిలో ప్రయత్నించడం జరుగుతుంది. కాని కొన్ని చోట్ల ఉన్నవారిలో నుండే కొందరిని నియమించడం జరుగుతుంది. అలాంటప్పుడు ఆయా ప్రాంతాలలో ఎన్నుకొనేవారు, నియామకం చేపట్టేవారు తమ శక్తి సామర్థ్యం మేరకు అత్యుత్తమ ప్రామాణికంతో తమ న్యాసపు హక్కు చెల్లించేవారినే ఎన్నుకోవాలనే విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి. ఎన్నడు కూడ ఆకాంక్షను కల్గియున్నవారిని గాని, బంధుప్రీతి, సన్నిహిత సంబంధాలు ఉన్నవనే కారణంగా ఓట్లు వేయకూడదు. లేదా ఎక్కువ మంది ఫలాన వ్యక్తికి ఓటు వేశారు కావున నేను కూడ ఆ వ్యక్తికే ఓటు వేస్తాను అని ఆలోచించకూడదు. ఇలా చేయడం అంటే అల్లాహ్ తాలా ఆదేశాన్ని మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనాలను వ్యతిరేకించినట్లే అవుతుంది.

నిజానికి కేంద్రీయ వ్యవస్థల ఎన్నికలు ఈ సంవత్సరం లేకున్నప్పటికి ఉ పశాఖల ఎన్నికలు కొన్ని దేశాలలో నిర్వహించబడుతున్నాయి. కొన్ని చోట్ల అన్సారుల్లాహ్, ఖుద్దామ్ మరియు లజ్నా ఉపశాఖల ఎన్నికలు జరుగనున్నాయి. కావున ఈ ఉపశాఖలకు చెందిన సభ్యులు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఎవ్వరైన తమ మజ్లిస్ నుండి ఎన్నిక సభ్యుడిగా ఎన్నుకోబడినచో వారు అల్లాహ్ తాలా ఆదేశానికి అనుగుణముగా తమ ఓటును వేయాలి. మరియు దుఆ తరువాత తమ దృష్టిలో న్యాయబద్ధమైన వ్యక్తికి సిఫారిస్సు చేస్తూ అనుమతి కోసం వర్తమాన ఖలీఫా గారికి పంపించవలెను.

ఒకవేళ మనం న్యాయబద్ధతతో మన బాధ్యతలను నెరవేర్చిన వారమైనప్పుడే మనం జమాఅత్ అభివృద్ధిలో మనం వంతుకృషి చేసినవారము అవుతాము. ఫలితముగా అల్లాహ్ తాలా ప్రీతిని పొందువారము అవుతాము.

ఈ విషయాల ప్రస్తావన తరువాత ఇక నేను పదవిదారులకు వారి బాధ్యతలను గూర్చి వివరిస్తాను. నిశ్చయముగా మీరు జమాఅత్ పదవిదారులుగా నియమించడిన తరువాత మీరు ఎల్లప్పుడు మీ బాధ్యతలను గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలా మనకు సేవ చేయు భాగ్యాన్ని కల్పించాడు, కావున మనం అల్లాహ్ ప్రీతిని అనుగ్రహాన్ని పొందడం కోసం అన్ని రకాల స్వార్థ ప్రయోజనాలను ప్రక్కన పెట్టి తమ బాధ్యతలను అల్లాహ్ తాలా ప్రీతి కోసం నిర్వర్తించుటకు కృషి చేయాలనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

కొందరు పదవిదారులు వినయ పూర్వకముగా వ్యవహరించడం లేదని, వారికి ఆ పదవి లభించిన తరువాత ఒక అసాధారణమైన వ్యక్తిలా మారిపోయారనే విధముగా నడుచుకుంటారని ఫిర్యాదులు అందుతున్నాయి.

వారిలో ఫిర్ఔన్ స్వభావం చేరిందని నేను అనడంలేదు. కాని తమకు తాము చాలా పెద్ద వారిగా భావించుకుంటారు. ప్రత్యేకించి ఎన్నికలు లేకుండా నియమించబడిన పదవి దారులలో ప్రత్యేకించి ఇలాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. ఒకవేళ వారు జీవిత సమర్పితులైనను వారిలో ఇలాంటి లక్షణాలు ఉన్నచో ఇది భరించలేని విషయం. కొందరు జీవిత సమర్పితులను జనరల్ సెక్రటరిగా నియమించడం జరుగుతుంది. అలాంటి చాలా గర్వముగా వ్యవహరిస్తారని వారిని గూర్చి ఫిర్యాదులు అందుతాయి. సలాంకు జవాబులు కూడ ఇవ్వరు. ఇలా వ్యవహరించేవారు తమను తాము సంస్కరించుకోండి. అల్లాహ్ తాలా వారికి సేవ చేయు భాగ్యమును కల్పించినందున వారు భూమిపై మోకరిల్లవలెను. ప్రతి పిల్లవాడితో, పెద్దలతో ప్రేమగా, గౌరవంగా వ్యవహరించండి. జమాఅత్ సభ్యులకు సేవ చేయడం కోసమే మిమ్ములను నియమించడం జరిగింది. అంతేగాని వారిపై ఏదో ఒక రకమైన అధికార ప్రభావాన్ని చూపించడానికి కాదని గుర్తుంచుకోవాలి.

మరి కొందరు ఉంటారు. వారు తమ పనులను చక్కగా నిర్వర్తించరు. నా నుండి కూడ కొన్ని విషయాలను గూర్చి రిపోర్టు కోసం పంపించడం జరుగుతుంది. ఆ లేఖలు వారి అలమారులలో పడి ఉంటాయి. మరల గుర్తు చేస్తూ లేఖలు వ్రాయనంత వరకు, పదే పదే అడుగనంత వరకు సమాధానంను పంపించరు. ఆరు నెలలు , సంవత్సరం తరువాత మాతో పొరపాటు జరిగింది. మేము సమయానికి చర్యలు తీసుకోలేక పోయాము మమ్ములను క్షమించండి అని ఒక లేఖ వ్రాస్తారు. ఒకవేళ కేంద్రం మరియు ఖలీఫా లేఖల పట్ల ఇలా వ్యవహరిస్తున్నచో, నడుస్తున్నచో సాధారణ ప్రజానికమైన జమాఅత్ సభ్యులతో వారు సక్రమముగా, బాగుగా వ్యవహరిస్తున్నారు అని ఎలా విశ్వసించగలము. ఇలాంటి వారు తమను తాముగా మార్చుకోవాలి. లేనిచో వారిని సేవ నుండి తొలిగించబడును.

పదవిదారులకు మరికొన్ని బాధ్యతలను గూర్చి శ్రద్ద కల్పించాలను కుంటున్నాను.

మొదటి విషయమేమనగా, తమలో విధేయతను కల్పించుకోండి, మీకు అప్పగించిన బాధ్యతలకు పూర్తి స్థాయిలో హక్కును చెల్లించుటకు ప్రయత్నించండి.

అల్లాహ్ తాలా మనలను పర్యవేక్షిస్తున్నాడు అనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన ప్రతి కదలికను అతడు చూస్తున్నాడు, ఏదని పదవి లభించినచో ఇక మనం అన్ని రకాలుగా స్వతంత్రులము అని భావించకూడదు. నిజానికి మనం దేవుని పట్టుబడిలోకి చేరాము అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజలు మనలను ఎన్నుకున్నారు. మనపై నమ్మకాన్ని పెంచుకొని వర్తమాన ఖలీఫా గారు అనుమతి నిచ్చారు. కావున మనం అట్టి నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా ఉండుటకు ప్రయత్నించాలి. తమ పూర్తి శక్తి సామర్థ్యములను ఉపయోగించి ఉత్తమైన సేవలు అందించుటకు ప్రయత్నించాలి. ఇలాంటి ఆలోచనలు ఉన్నప్పుడే మనకు సరైన

విధముగా పని చేయగల స్ఫూర్తి లభిస్తుంది. జమాఅత్ సభ్యుల నుండి సహకారం అందుతుంది. కొన్ని శాఖలలో జమాఅత్ సభ్యులు సహకరించడం లేదని చాలా మంది పదవి దారులు ఫిర్యాదులు చేస్తుంటారు. నిశ్చయముగా ఇది జమాఅత్ సభ్యుల బాధ్యత కూడ. అనగా ఎవరినైతే వారు సేవ కోసం ఎన్నుకున్నారో వారికి తప్పకుండా సహకరించాలి. కాని పదవిదారులు కూడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మీరు మీ ఉత్తమ నడవడికను ప్రజల ముందు నడిచి చూపాలి. ఒక పదవి దారుని గూర్చి ఒక ఫిర్యాదు అందినది. అతడు తన ఆదాయంకు తగినట్లుగా చందాను చెల్లించడం లేదు. నిర్దేశ ప్రామాణికం కంటే తక్కువగా చందా చెల్లించుటకు అనుమతి కూడ తీసుకొనుటకు సిద్ధముగా లేడు. ఇలాంటి వ్యక్తులు ఇతరులకు ఎలా తమ ఆదర్శమును చూపగలరు?. ఆర్థిక త్యాగం చేయండి! అని ఇతరులను ఎలా ప్రోత్సహించగలడు?. కావున తమ వ్యక్తిగత ఉదాహరణలను కూడ తప్పకుండా ప్రదర్శించాలి. చాలా ఎక్కువగా అస్తఘ్‌ఫారులు చదవవలసిన అవసరం ఉన్నది. అల్లాహ్ తాలాను ఎక్కువగా స్మరించుకోవలసిన అవసరం ఉన్నది. తమ స్థితి గతులను చూసుకోవలసిన అవసరం ఉన్నది.

ఒకవేళ ఒక శిక్షణా కార్యదర్శి స్వయముగా 5 పూటల నమాజ్, సామూహికముగా చదవడానికి ప్రయత్నించనిచో అతడు ఇతరులకు ఎలా నమాజ్‌లకు క్రమం తప్పకుండా రండి! అని చెప్పగలడు?. అదే విధముగా ఒక జీవిత సమర్పితుడు మరియు మురబ్బి స్వయముగా నవాఫిల్ చదవడానికి ప్రయత్నించనిచో జమాఅత్ సభ్యులకు మీరు నమాజ్‌లు చదవండి అని ఎలా హితోపదేశం చేయగలడు?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఈ అంశం వైపే మనకు శ్రద్ధను కల్పిస్తూ ఇలా అన్నారు. అహ్మదీయేతర మౌల్వీలు హితోపదేశాలు చేస్తుంటారు. కాని వారి నడవడికయే అందుకు అనుగుణముగా ఉండదు. అందుకే వారి హితోపదేశాలు ప్రభావం చూపవు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 67, ఎడిషన్ 1984)

కావున ఇది మనం కోసం చింతించవలసిన క్షణం. మనం వేసే ప్రతి అడుగును జాగ్రతగా ఆచితూచి వేయవలసిన అవసరం ఉన్నది. ఇలా జరిగినప్పుడే మనం మన న్యాసముల హక్కులను చెల్లించువారము అవుతాము.

శిక్షణా కార్యదర్శి ఒకవేళ తన నడవడికను ఆదర్శముగా చూపినచో, ప్రేమతో, అభిమానంతో జమాఅత్ సభ్యులకు శిక్షణ ఇచ్చినచో జమాఅత్ సభ్యులలో ఒక విప్లవాత్మక మార్పు వస్తుంది.

ప్రతి పదవి దారుడు తన శాఖకు చెందిన పని ఉత్తమముగా జరుగడం కోసం రెండు రకాతుల నవాఫిల్ చదవవలెను. ఫలితముగా అల్లాహ్ తాలా శుభములను కల్పిస్తాడు.

ఒకవేళ శిక్షణా రంగం ముందంజలో ఉన్నచో మిగిలిన శాఖలన్నియు కూడ స్వయముగా నా అంచనా మేరకు తక్కువలో తక్కువగా 70 శాతం వరకు చక్కదిద్దబడుతాయి.

కావున ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేనగా, పదవి దారులు తమ నడవడికను చక్కదిద్దుకోవలెను. ప్రత్యేకించి జమాఅత్‌కు అమీర్‌లు, సదర్‌లు, శిక్షణా కార్యదర్శులు, మిగిలిన శాఖల వారు కూడ తమ నడవడికను చక్కదిద్దుకోవలెను. అంతేగాని మిగిలిన శాఖల వారు మేము ఎలా ఉన్న నడుస్తుంది అనే భ్రమలో ఉండకూడదు. నేను ఈ పదవి దారులకు శ్రద్ధ కల్పిస్తున్నందున దీని అర్థం మిగిలిన శాఖల వారు చక్కదిద్దుకోవలసిన అవసరం లేదని ఏమాత్రం కాదు. ప్రతి ఒక్కరు చక్కదిద్దుకున్నప్పుడే జమాఅత్ సరైన విధముగా అభివృద్ధి చెందుతుంది. అంతేగాని మా నడవడికను చూపించకున్న ఎలాంటి దుష్ప్రభావం పడదని భావించకూడదు. తప్పకుండా చాలా పెద్ద దుష్ప్రభావం పడుతుంది. ప్రతి పదవి దారుడి నడవడిక ప్రభావం చూపుతుంది. ఒకవేళ సెక్రటరి మాల్ (ఆర్థిక కార్యదర్శి) స్వయముగా ప్రామాణికంగా చందాను చెల్లించనిచో ఇతరులకు ఎలా చందాను ప్రామాణికముగా చెల్లించమని చెప్పగలడు. నేను ముందుగా తెల్పినట్లుగా అతడు చెప్పినా కూడ అందులో ఏ విధముగా శుభము కల్గుతుంది?. ఒకవేళ ప్రచార కార్యదర్శి ప్రచార హక్కును చెల్లించనిచో జమాఅత్ సభ్యులకు ఏ విధముగా ప్రచారం చేయమని ప్రోత్సహించగలడు?. కావున ప్రతి శాఖ ముఖ్యమైనదే. అదే విధముగా ఉప శాఖల వారు సదర్‌లు, పదవి దారులు మరియు మిగిలిన కార్యవర్గ సభ్యుల పదవులు కూడ చాలా ముఖ్యమైనవే.

ఉపశాఖల వారు కూడ అన్ని స్థాయిలలో కూడ తమను తాము చురుకుగా పనిచేసుకుంటూ పోవాలి.

కొన్ని చోట్ల సదర్ లజ్నా (మహిళ అధ్యక్షురాలు)పై కూడ వారి వ్యవహారి శైలి కూడ బాగుండడం లేదు అని ఫిర్యాదులు అందుతున్నాయి. కొందరు నూతన అహ్మదీయుల పట్ల మంచిగా వ్యవహరించడం లేదు. వారిని తమవైపు ఆకర్షించుకోవడానికి బదులు వారు పారిపోవునట్లుగా చేస్తున్నారు. ఆ నూతన అహ్మదీయ మహిళలతో చాలా చెడు విధానంలో మేము మిమ్ములను సంస్కరిస్తాము అని అంటున్నారు. నిజానికి నా దృష్టిలో ఇలాంటి సదర్ లజ్నాలే ముందుగా సంస్కరించబడాలి. ఇలా వ్యవహరించడానికి గల కారణం కొంత మంది వద్దనే ఆయా పదవులు చాలా కాలంగా ఉండడం. లజ్నా సభ్యురాల్లు కూడ ఎన్నికల సమయంలో ఎవరు యోగ్యులు, ఎవరు యోగ్యులు కారు అని చూడడం లేదు. అందువలనే ఇలాంటి చెడులు చోటు చేసుకుంటున్నాయి. ఇతరుల విశ్వాసాన్ని దెబ్బ తీస్తున్నాయి. ఒకవేళ ఎన్నుకునే సభ్యురాల్లు స్వయముగా తమ హక్కును న్యాయబద్ధముగా, దైవభీతితో వినియోగించుకోనిచో అలాంటి వారు మరల ఫిర్యాదులు చేయకుండా ఉండాలి. అందుకే ఎన్నికల సమయంలోనే న్యాయబద్ధతను పాటిస్తూ అర్హులైన వారినే ఎన్నుకున్నచో ఇలాంటి ఫిర్యాధులకు అవకాశమే ఉండదు. లేనిచో మనం మనలను సంస్కరించుకోలేము.

పదవి దారులకు నేను తెల్పునదేమనగా మీరు కేవలం స్టేజిలపై కూర్చొవడానికి ఎన్నుకోబడడం లేదు.

ప్రతి పదవి దారుడు తన బాధ్యతను ఒక సాధారణ పౌరుడి వలే నిర్వర్తించవలెను.

ఒక నూతన అహ్మదీయ మహిళ నాతో ఇలా మాట్లాడింది. విధేశాల నుండి వచ్చిన మహిళ ఈ జల్సాలో పాల్గొన్నది. ఆ మహిళ నాతో ఇలా చెప్పింది. ఒక అంశం నన్ను చాలా ప్రభావితం చేసింది. ఇక్కడి సదర్ లజ్నా క్రమశిక్షణను పాటింపజేయు సభ్యురాల్లతో కలిసి ఢ్యూటి చేయుచున్నది. మొత్తానికి ఇది అట్టి సదర్ బాధ్యత. ఆమే చేసినది అసాధారణమైన పనికాదు. ఒకవేళ ఢ్యూటి చేయకుండా ఉన్నచో, అన్ని చోట్ల పనులను పర్యవేక్షించకుండ ఉన్నచో అప్పుడు ఆమే పొరపాటు చేసినట్లు. ఒకవేళ సదర్ ఇలా ఢ్యూటి చేయకుండా, చెక్ చేయకుండ ఉన్నచో వారు తమ బాధ్యత హక్కును చెల్లించని వారు అవుతారు. కాని మొత్తానికి తమ బాధ్యతల హక్కులను చెల్లించు పదవిదారులు ఇతరుల సంస్కరణకు కారకులు అవుతారు. లజ్నాలో కూడ అవుతారు.

కావున ఒక జాతి నాయకుడు అట్టి జాతికి సేవకుడవుతాడు అనే వాస్తవాన్ని మన పదవిదారులందరు గుర్తుంచుకోవాలి.

అదే విధముగా సాధారణ రోజులలో కూడ ప్రతి పదవి దారుడు ప్రతి జమాఅత్ సభ్యునితో సంప్రదింపులు జరపాలి, వ్యక్తిగత పరిచయాన్ని పెంచుకోవాలి.

వారి సంతోషంలో, బాధలో పాలుపంచుకోవాలి. జమాఅత్ వ్యవస్థ పరస్పరం సానుభూతిని పెంచుకోవడానికి, ఒకరి మంచి చెడులను మరొకరు చూసుకోవడానికే ఏర్పాటు చేయబడింది అనే భావనను ప్రతి జమాఅత్ సభ్యుడిలో కల్పించాలి. అంతేగాని అధికారి, సేవకుడు, గొప్పవాడు, సామాన్యుడు అనే తేడా ఎక్కడా లేదు.

మనమందరం ఒక్కటే. పరస్పరం సోదరులం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యసాధనను పూర్తి చేయడం కోసం తమ శక్తి సామర్థ్యముల మేరకు కృషి చేయుటకు ప్రయత్నించాలి. ఈ ఆలోచనయే జమాఅత్ వ్యవస్థలను అందమైన వ్యవస్థలుగా తీర్చిదిద్దగలదు. ఈ సంకల్పాలే మనలను అల్లాహ్ తాలా సామీప్యంను పొందునట్లు చేయును. కాని ఇలాంటి ఆలోచనలు లేకుండా, ఇట్టి ఆలోచనలకు భిన్నముగా నడుచుకున్నచోమనం అల్లాహ్ తాలా ఆగ్రహానికి గురి అయ్యినట్లే. ఒక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ముఅఖల్ బిన్ యసార్ రజి ఇలా తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఎవరినైతే అల్లాహ్ తాలా ప్రజలకు పర్యవేక్షకుడిగా, బాధ్యుడిగా నియమించాడో ఒకవేళ అతడు పర్యవేక్షణలో, తన బాధ్యతలను చెల్లించుటలో నిర్లక్ష్యం వహించినచో , ఆలసత్వం వహించినచో అతడు మృతి చెందిన తరువాత అల్లాహ్ తాలా అతనిపై స్వర్గాన్ని నిషేదిస్తాడు. అతనికి స్వర్గ ప్రాప్తి లభించదు.

(సహి బుఖారి, కితాబుల్ ఎహ్‌కామ్, బాబ్ మన్ ఇస్తరియు రిఅయతు ఫలం యన్‌సహు హదీస్ 7150-7151) కావున ఇది చాలా పెద్ద హెచ్చరిక, భయంను కల్పించు స్థాయి. బాగా చింతించు స్థానము.

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మీలో ప్రతి ఒక్కరు పర్యవేక్షకుడే. మీరు మీ ఆధీనంలో ఉన్నవారిని గూర్చి ప్రశ్నించబడుతారు. ఇది చాలా పెద్ద కథనము. ఇతర చోట్ల పర్యవేక్షణల ప్రస్తావన కూడ వచ్చింది. కాని మనకు సంబంధించిన అంశాన్ని నేను చదువుతాను. ఇలా తెలిపారు. అమీర్ కూడ పర్యవేక్షకుడు. (సహి

బుఖారి, కితాబుల్ ఎహ్‌కామ్, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా అతీఉల్లాహ్ వ అతీఉ (రసూల్... హదీస్ 7138) అనగా పదవి దారులు. ఇందులో పదవి దారులు కూడ ఉన్నారు. వారు కూడ పర్యవేక్షకులే. ప్రతి ఒక్కరిని వారి ఆధీనంలో ఉన్న వారిని గూర్చి ప్రశ్నించడం జరుగుతుంది. రిఆయా అనగా పెత్తనం చెలాయించబడే ప్రజలు కాదు. ఇతరులకు సహాయం అందించుటకు, చక్కదిద్దుటకు, వారి ప్రయోజనాలను వారికి అందించడం కోసం బాధ్యతలు అప్పగించబడినవారు.

మరల ఆ హదీస్‌లోనే ఉదాహరణను కూడ పేర్కొనడం జరిగింది. భర్త తన కుటుంబానికి పర్యవేక్షకుడు. మహిళ తన పిల్లలకు పర్యవేక్షకురాలు. (సహి బుఖారి, కితాబుల్ ఎహ్‌కామ్, బాబ్ ఖౌలల్లాహు తాఆ అతీఉల్లాహ్ వ అతీఉ (రసూల.... హదీస్ 7138) అంతేగాని అధికారం చెలాయించుటకు పర్యవేక్షకుడు కాదు. ప్రజల ప్రయోజనాలకోసం, వారి శ్రేయస్సుకోసం ప్రణాళికలు తయారు చేయడం కోసం, వారి అవసరాలను తీర్చడం కోసం నియమించబడిన పదవి దారులు. కావున ఒకవేళ వారు వారి బాధ్యతలను నేరవేర్చలేక పోవుచున్నచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాల ప్రకారం వారికి స్వర్గం నిషేధించబడుతుంది. కావున పర్యవేక్ష బాధ్యతలు అప్పగించబడినవారు, పదవిదారులుగా ఎన్నుకోబడినవారు ఒకవేళ సరిగ్గా పని చేయనిచో తమ ప్రాంతాలలో కేవలం వర్తమాన ఖలీఫా ప్రతినిధిగా, ప్రముఖ కేంద్రప్రతినిధిగా కూర్చున్నచో అలాంటి వారు వర్తమాన ఖలీఫాకు చెడు తలంపులు తెస్తున్నవారు అవుతారు, మరియు వర్తమాన ఖలీఫాకు కూడ పాపాములను అంటగట్టువారు అవుచున్నారు.

నేను ముందుగా ఉదహరించినట్లుగా నెలల కొద్ది నివేధికలను పంపించడం లేదు. ఇలాంటి వారు ఒకవేళ నిజంగా తమను తాము సంస్కరించుకోనిచో వారిని సేవ నుండి తొలిగించడం తప్ప మరొక దారియే లేదు. అప్పుడే వారి పాపాల నుండి నేను వేరు అవుతాను. కావున నేను కూడ అల్లాహ్ తాలా ముందు అస్తగ్‌ఫారులు చదువుచున్నాను. కావున అలాంటి వారు కూడ అస్తగ్‌ఫారులు చదవండి, తమను తాము సంస్కరించుకోండి. తమ బాధ్యతలను అర్థం చేసుకొని వాటి హక్కును చెల్లిస్తూ ఖలీఫాకు తోడుగా నిలబడునటి వంటి వారిని అల్లాహ్ తాలా ఎల్లప్పుడు అహ్మదియ్య ఖిలాపత్‌కు అనుగ్రహించుగాకా!. అంతేగాని పదవిని కాపాడుకోవడం కోసం పదవిదారులుగా ఉండేవారిని కాదు.

ఇక్కడ కూడ చాలా ఆసక్తిని కల్గించు విషయమేమనగా, ముసల్మానుల సామాజిక వ్యవహారాల బాధ్యతలను కల్గియున్న వ్యక్తి, వారి అవసరాలను తీర్చునంత వరకు అల్లాహ్ తాలా కూడ అతని అవసరాలను తీర్చుడు అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించారు.

అందుకే వర్తమాన ఖలీఫాకు ఏ విధముగా బాధ్యత ఉంటుందో, అదే విధముగా ఆయా పదవి దారులకు కూడ బాధ్యత ఉంటుంది. తమ తమ ప్రాంతాలలో వర్తమాన ఖలీఫాకు ప్రతినిధులుగా మరియు పదవి దారులుగా ఉన్నవారికి ఇది చాలా పెద్ద బాధ్యత. అంతేగాని కేవలం కార్యవర్గ సమావేశాలలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపర్చి, ఆ తరువాత మీటింగ్‌లలో పాల్గొని నేను నా బాధ్యతను నెరవేర్చాను. ఇక నా పని ఇంతే అని అనుకున్నచో అది సరికాదు. జమాఅత్ సభ్యుల శ్రేయస్సుకోసం ప్రణాళిలు రూపొందించడం, వాటిని ఆచరింప జేయడం కూడ చాల ముఖ్యం. మన వద్ద ఉన్నటు వంటి వనరులతోనే జమాఅత్ సభ్యుల అవసరాలను తీర్చునట్టి ఉత్తమమైన మార్గాలను మనం అన్వేషించాలి. ఈ క్రమంలో ప్రాపంచిక చట్టాల పరంగా సహకారం పొందుటకు అమూరే ఆమా మరియు కుటీర పరిశ్రమలు, వ్యాపార శాఖలు అదే విధముగా ఉపశాఖలకు చెందిన సభ్యులు ఇందుకోసం తమ వంతు బాధ్యతలను నెరవేర్చాలి. వాస్తవానికి మన వద్ద వనరులు తక్కువగా ఉన్నాయి. కాని ఉన్నవాటినే వినియోగిస్తూ సరైన ప్రణాళికతో అనేక మందికి సహాయం అందించుటకు ప్రయత్నించాలి.

నేటి రోజులలో సుమారుగా అన్ని జమాఅత్‌లలో చాలెంజ్‌గా నిలుస్తున్న ఒక శాఖ వివాహ సంబంధ శాఖ.

ఇందుకోసం చాలా విశృతమైన ప్రణాళికను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. జమాఅత్ వ్యవస్థ మరియు ఉపశాఖల వ్యవస్థలు పరస్పరం సహకరించుకుంటూ కలిసి మెలసి పని చేయాలి. ఇందుకోసం కూడ జమాఅత్ పరమైన మరియు ఉపశాఖల పరమైన క్రమశిక్షణ శాఖలు చాలా కృషి చేయవలసి ఉన్నది.

మరల ఈ శాఖవైపు సూచించు మరొక విషయమేమనగా ఒకవేళ మన నవయువకులకు సరైన శిక్షణ ఇచ్చినచో, అదే విధముగా మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాన్ని ఎల్లప్పుడు మన ముందు ఉంచుకున్నచో అనగా వివాహ విషయంలో ఐశ్వర్యంను, వంశమును, సౌందర్యమునకు ప్రాధాన్యత ఇచ్చుటకు బదులుగా ధార్మికతను ప్రధాన్యతను ఇవ్వవలెను. (సహి బుఖారి , కితాబున్నికాహ్, బాబుల్ అక్ఫా ఫిద్దీని, హదీస్ 5090) ఒకవేళ మనం ధార్మికతకు ప్రాధాన్యతనిచ్చినచో యువకులు మరియు యువతులు తమ ధార్మిక స్థితి గతులను చక్కదిద్దుకోవడం కోసం మరియు అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకోవడం కోసం ప్రాధాన్యతనిస్తారు. ఈ విధముగా మనం మన రాబోవు తరాల వారిని కాపాడుకున్నవారము అవుతాము. లేనిచో నేటి రోజులలో దజ్జాల్ వేస్తున్న ఎత్తుగడలకు భిన్నముగా మన నామ మాత్రపు ప్రయత్నాల వలన మనం కాపాడబడటం చాలా కష్టం. ఇందుకోసం చాలా విశృత స్థాయిలో ప్రణాళికను తయారు చేసుకోవాలి. కావున ప్రతి పదవిదారుడు ముందుగా తన కుటుంబ సభ్యులను తప్పకుండా సంస్కరించుకోవాలి. ఆ తరువాత ధర్మానికి ప్రపంచంపై ప్రాధాన్యతను ఇస్తాము అని మనం చేసే వాగ్దానం కేవలం వాగ్దానానికే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చుతుంది. అప్పుడు జమాఅత్ సభ్యుల శ్రద్ధను మనవైపు మరల్చుకోవచ్చును. ఇది సాధ్యమైనప్పుడే మనం దజ్జాల్‌తో పోరాడగలము. మన సంతానాన్ని కాపాడుకోగలము. మన వాగ్దానాలను కూడ నెరవేర్చినవారము అవుతాము. మన న్యాసముల హక్కులను చెల్లించిన వారము అవుతాము. కావున ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని జమాఅత్‌లలో జాతీయ స్థాయి, ప్రాంతీయ స్థాయి కార్యవర్గ కమిటీలు, అదే విధముగా ఉపశాఖలు ఈ ఆంశంను చాలా క్షుణ్ణముగా పరిశీలించి ఒక కార్యాచరణను తప్పకుండా ఏర్పాటు చేయాలి. త ద్వారా మనం మన బాధ్యతల హక్కులను చెల్లించగలము.

నేను ముందుగా తెల్పినట్లుగా అమూరే ఆమా శాఖకు చెందిన సంక్షిప్త పనిని తెలియజేశాను.

మన వ్యవస్థలో అమూరే ఆమాకు చెందిన శాఖ కూడ ఒకటి ఉన్నది. ఈ శాఖకు చాలా ప్రాధాన్యత ఉన్నది. ప్రాధాన్యతను ఇస్తారు కూడ. కాని సాధారణముగా ఈ శాఖ కేవలం శిక్షలను ఇప్పిస్తుంది, కఠినముగా ప్రజలను వ్యవహరిస్తుందనే భావనలు ఏర్పడే విధముగా మారింది. ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటు వంటి అమూరే ఆమా శాఖలో పని చేయుచున్న వారందరు వారి పని కేవలం ఇంతే కాదని తెలుసుకోవాలి. ఇది కేవలం వారి పనిలో కొంత భాగం మాత్రమే. కఠినముగా వ్యవహరించడం ఏ మాత్రం వారి పని కాదు. సమస్య పరిష్కారానికి రాని యేడల చివరి దశలో వారిని శిక్షించమని సిఫారిస్సు చేయడం జరుగుతుంది. ఇక్కడ మరల నేను మరల తెల్పువిషయమేమనగా, ఒకవేళ క్రమ శిక్షణ శాఖ చురుకుగా పని చేసినచో అమూరే ఆమా శాఖకు చెందిన అనేక సమస్యలు చూస్తుండగానే పరిష్కరించబడుతాయి. అనగా జమాఅత్ సభ్యులలో పరస్పరం ఏర్పడే గొడవలు, తప్పుడు పనులు చేయు జమాఅత్ సభ్యులు, వ్యతిరేకుల అస్త్రంగా మారి లేదా విశ్వాస బలహీనతల వలన జమాఅత్‌లో అలజడిని సృషించుటకు ప్రయత్నించు ఆంశాలు.

కొన్ని చోట్ల క్రమశిక్షణ శాఖ బాధ్యులు జమాఅత్ సభ్యులతో కలిసి ఒక ప్రత్యేక అనుబంధాన్ని ఏర్పర్చుకొని ఈ ఆంశాలను పరిష్కరించుటకు ప్రయత్నించింది. ఈ ప్రయత్నం వలన జమాఅత్ సభ్యుల సమస్యలు దూరమయ్యాయి. ఫలితముగా వారికి వ్యవస్థల పట్ల ఉన్నటు వంటి అపోహలు కూడ తొలిగిపోయాయి. వారు జమాఅత్ తీర్మాణాలను గౌరవించారు. అంతే గౌరవంగా స్వీకరించారు. ఫలితముగా వ్యతిరేకులు వ్యతిరేక భావాలు ఉన్నటు వంటి, అపోహలకు గురైనటు వంటి వారి నుండి ప్రయోజనాన్ని పొందాలనుకున్న వారి ఎత్తుగడలు నిర్వీర్యమై పోయాయి.

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

కావున క్రమశిక్షణ మరియు అమూరే ఆమా శాఖలు కొన్ని వ్యవహారాలను తప్పకుండా కలిసి మెలసి నిర్వర్తించాలి.

నేను ముందుగా తెల్పినట్లుగా అమూరే ఆమా యొక్క పనులు చాలా అధికముగా ఉన్నాయి. జమాఅత్‌లో అర్థిక సుస్థిరత కోసం కూడ కార్యక్రమాలను చేపట్టాలి. జమాఅత్ సభ్యులకు ఉద్యోగాలను మరియు ఇతర ఆదాయ మార్గాలను కల్పించడం కోసం మార్గదర్శకాలు చేయాలి. సహాయం అందించాలి. ఇది కూడ వారి పనియే. మానవ సేవా కార్యక్రమాలను నిర్వర్తించడం కూడ వారి పనియే. ప్రేమతో ఇరు పక్షాల వారికి నచ్చజెప్పి వారి మధ్య ఉన్నటు వంటి తగాదను అంత మొందించాలి. ఇది కూడ వారి పనియే. కాని ఖజా చేపట్టిన వ్యవహారాలలో ఏ మాత్రం తల దూర్చకూడదు. తీర్మాణాలు చేయకూడదు.

ఆఁ ఖజా చేసిన తీర్మాణాలను కార్యరూపం దాల్చేలా వ్యవహరించడం వారి బాధ్యతయే. కాని ఆయా తీర్మాణాల తరువాత ఏ పక్షం వారైన తీర్మాణాన్ని అంగీకరించకుండా దూర్భషలాడుచున్నచో లేదా అసభ్యకరంగా మాట్లాడుచున్నచో వారికి ప్రశాంతంగా నచ్చజెప్పాలి. ఆయా తీర్మాణాన్ని ఆచరించకుండా ఎందుకు మీరు మా ధార్మికతను నాశనం చేసుకుంటున్నారు అని ఆలోచించేలా చేయండి. కొద్ది పాటి ప్రాపంచిక ప్రయోజనాల కోసం ఎందుకు మీరు మీ ధార్మికతను నాశనం చేసుకుంటున్నారు. అని నచ్చజెప్పండి. ఇలాంటి వారు మరల నా సమయాన్ని కూడ వృధా చేస్తుంటారు. వారు పదే పదే నాకు లేఖలు వ్రాస్తుంటారు. నిజానికి వారే తప్పు చేస్తుంటారు. ఒక వేళ నచ్చజెప్పినచో వారిలో అధికులు అర్థం చేసుకుంటారు. మొత్తానికి అమూరే అమా యొక్క పని శిక్షలు వేయించడం కాదు. శిక్షలు పడకుండా చూసుకోవడం. ప్రజలను కాపాడడం, ఇందుకోసం వారు సాధ్యమైనంత వరకు కృషి చేయాలి.

ఒకవేళ ఎక్కడైన తప్పు జరుగుతుందని తెలిసినచో, చూసినచో ఫలితముగా జమాఅతకు నష్టం వాటిల్లుచున్నచో వెంటనే శిక్షణా శాఖతో కలిసి మరియు మరబ్బీల సహకారంతో జమాఅత్ ప్రయోజనాలను కాపాడుటకు ప్రయత్నిస్తూ అక్కడి ప్రజల విశ్వాసాలను కాపాడుటకు ప్రయత్నించాలి. కాపాడాలి కూడ.

కొన్ని సార్లు పదవిదారుల తప్పుడు నడవడిక వలన కూడ జమాఅత్ వ్యవస్థల పట్ల అపోహలు ఏర్పడుతాయి. ఉదా॥ ఒకవేళ ఎవరైన తమ అవసరం కోసం వర్తమాన ఖలీఫాకు ఏదైన అభ్యర్థన చేసుకున్నచో వెంటనే సదర్ లేదా అమీర్ లేదా ఆయా శాఖలకు చెందిన పదవి దారులు అలా అభ్యర్థించిన వ్యక్తి పట్ల కఠినముగా వ్యవహరిస్తారు. ముందుగా మాకు ఎందుకు చెప్పలేదు?, మాతో ఎందుకు సంప్రదించలేదు? అని కోపంతో అట్టి వ్యక్తి వ్యవహారాన్ని పెండింగ్‌లో పెడుతారు. వాస్తవానికి కేంద్రం ప్రశ్నించినప్పుడు వెంటనే సమాధానం ఇవ్వకుండా ఇలా చేస్తుంటారు. స్థానికంగా నివేదిక ఇవ్వకపోవడంతో అట్టి వ్యక్తులలో అపోహలు తలెత్తుతాయి. ఆ తరువాత వారు నేరుగా ఇప్పటి వరకు మా దరఖాస్తులు అందలేదు అని నాకు లేఖలు వ్రాస్తుంటారు. ఏయే దరఖాస్తులపై చాలా కాలం వరకు పరిశీలన జరుగదో అయా వ్యక్తులలో అపోహలు కల్గుతాయి. వర్తమాన ఖలీఫా వరకు మా అభ్యర్థనయే చేరుకోలేదు కావచ్చు అని ప్రజలు భావిస్తారు. ఇలాంటి పరిస్థితులు కూడ ఏర్పడుతాయి. ఒకవైపు మీరు మమ్ములను ఎందుకు సంప్రదించలేదు అని, రెండవ వైపు మాతో సంప్రదించలేదు కావున మీ అభ్యర్థనపై ఎలాంటి చర్యలు తీసుకోము అని ప్రక్కన పెడుతారు. వర్తమాన ఖలీఫా మరియు ఖలీఫా కార్యాలయంపై అలా అపోహలు, తప్పుడు అభిప్రాయాలు జనిస్తుంటాయి. వాస్తవానికి ఇది తప్పుడు పద్ధతి.

ప్రతి లేఖ ఇక్కడికి చేరుతుంది. ఇక్కడికి చేరుకున్న ప్రతి లేఖ చదవబడుతుంది. చూడడం జరుగుతుంది. అంతేగాని దానిని ప్రక్కన పెట్టరు. ప్రతి అభ్యర్థన ఆయా శాఖకు నివేధిక కోసం చేరుతుంది. మొత్తానికి జమాఅత్ సభ్యులకు నేను తెల్పునదేమనగా, మీ ప్రతి లేఖ నాకు అందుతుంది. ఇక్కడికి చేరిన తరువాత నేను ఆ లేఖలను చూస్తాను, చదువుతాను. వాటిపై చర్యలు తీసుకుంటాను.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

కాని అందుకు సంబంధించిన ప్రాంతీయ శాఖలే సమాధానం ఇవ్వడంలో ఆలస్యం చేస్తాయి. కావున ఇలాంటి పదవి దారులు భయపడాలి. ఎందుకనగా వారి ఇట్టి నడవడిక వలన జమాఅత్ సభ్యులకు వర్తమాన ఖలీఫా మధ్య దూరం ఏర్పడుతుంది. జమాఅత్ వ్యవస్థల పట్ల అపోహలు ఏర్పడుతాయి. అలా ఆయా శాఖలకు చెందిన వారు పాపమును మూట కట్టుకున్నవారు అవుతారు. ఇతరుల విశ్వాసంతో ఆటలు ఆడుకుంటూ తమను తాము పాపాత్ములను చేసుకుంటారు. ఇలాంటి పదవి దారులు భయపడాలి.

ప్రతి పదవి దారుడు ప్రత్యేకించి ఎవరిపైనైతే జమాఅత్ సభ్యుల అవసరాలను తీర్చు బాధ్యత ఉన్నదో వారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఒకవేళ వారు వారి బాధ్యతలలో నిర్లక్ష్యమును వహించినచో ప్రజల హక్కులను చెల్లించనిచో వారు వారి బాధ్యతల పట్ల మోసకారి తనంగా వ్యవహరించిన వారిగా మారడమే కాకుండా అల్లాహ్ తాలా యొక్క కోపానికి గురి అవుతారు.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనంలో ఇలా గలదు. ఒక కథనములో ఈ విధముగా ఉన్నది. ఏ ఇమాం అయితే అనగా ప్రతి పదవి దారుడు నిస్సహాయుల కోసం, పేదవారి కోసం, దిక్కుతోచని వారి కోసం తమ ద్వారాన్ని మూసుకుంటాడో అల్లాహ్ తాలా అతని అవసరాలు తీర్చకుండా అతని కోసం కూడ ఆకాశంలో ద్వారాన్ని మూసివేస్తాడు.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ అహ్‌కామ్, బాబ్ మా జాఅ ఫి ఇమామ రిఅయతు, హదీస్ 1332)

కావున ఇలాంటి ఆలోచనలు కల్గియున్న పదవి దారులు లేదా వారి కార్యాలయాలలో పని చేయు సేవకులు అల్లాహ్‌కు భయపడాలి. ప్రజల అవసరాలను తీర్చుటకు ముందుకు రావాలి. ఎంత త్వరగా సాధ్యమైనచో అంత త్వరగా నివేధికలను పంపించాలి. ఆ తరువాత కేంద్రం పరిశీలించి , సముచితమా కాదా చూసిన తరువాత సాధ్యమైనంత వరకు సహాయంను అందించాలి. అంతేగాని సమాధానమే ఇవ్వకుండా అట్టి అభ్యర్థనను ఒక మూలకు పడవేయకూడదు. ఇది చాలా పెద్ద నేరం. కావున మనం సాధ్యమైనంత వరకు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించాలి. ప్రతి సత్కార్యమును ఆచరించుటకు శ్రద్ధ చూపాలి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా మీరు ఎక్కడ ఉన్నా కూడ దైవభీతిని అనుసరించాలి. ఒకవేళ ఏదైన తప్పుడు పని పొరపాటు చేసుకున్నచో వెంటనే మంచి పని చేయుటకు ప్రయత్నించాలి. ఈ సత్కార్యం ఆయా చెడును తుడిచి వేస్తుంది. ప్రజలతో సంతోషంగా, ఆనందంగా మాట్లాడుటకు ప్రయత్నించాలి.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ బిర్రు వస్సలాతు, బాబ్ మా జాఅ ఫి మఅషరతు న్నాసు, హదీస్ 1987)

అదే విధముగా మరొక కథనములో ఈ విధముగా గలదె, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ మూసా రజి మరియు ముఅజ్ బిన్ జబల్ రజిలను యమన్‌కు చెందిన రెండు ప్రాంతాలకు గవర్నర్‌గా నియమిస్తూ వారికి ఇలా నచ్చజెప్పారు. సౌలభ్యాన్ని చేకూర్చండి, సమస్యలను సృష్టించకండి. ప్రేమ, ఆప్యాత, అనురాగాలను పంచండి. విద్వేశాలను, శత్రుత్వాలను పెరుగకుండ చూసుకోండి. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ బఅసతు అబీ మూసా మ ముఅజ్ ఇలాల్ యమన్.... హదీస్ 4341,4342)

కావున ఈ ప్రవచనాలను దృష్టియందుంచుకొని ప్రతి పదవి దారుడు ప్రజలతో ఎక్కువగా సంప్రదింపులు జరుపుతూ, తాను కూడ మార్గదర్శకపు విధానాలను ఎంచుకొనుటకు ప్రయత్నించాలి. ఈ ఒక్క విధానంలోనే పదవి దారులు జమాఅత్ సభ్యులకు చాలా ఉత్తమముగా సేవచేయగల హక్కును చెల్లించగలడు. అదే విధముగా వారి విశ్వాసంను కాపాడుటలో కూడ తమ వంతు బాధ్యతను నెరవేర్చిన వారు అవుతారు. ఇలా జరిగినప్పుడే ఒక అందమైన సమాజం ఏర్పడుతుంది. అదే సరైన ఇస్లామీయ సమాజం అనబడుతుంది. దీనిని స్థాపించడం కోసమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరించారు. మనం వారిని విశ్వసించి వారి


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

బైఅత్ చేశాము.

కావున పదవి దారులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, జమాఅత్ సభ్యులే వారిని ఎన్నుకున్నారు. లేదా రాబోయే రోజులలో ఎన్నుకుంటారు. అందుకే వారు తమ బాధ్యతల హక్కులను నెరవేర్చవలెను. కాని వారు తమ ఆలోచనల ప్రకారం, ఎన్నుకునే వారు తమ ఆలోచనల ప్రకారం సరైన వ్యక్తులను పదవి దారులుగా ఎన్నుకోనిచో అల్లాహ్ తాలా అయా పదవి దారులపై ఏయే బాధ్యతలను అప్పగించాడో ఆయా బాధ్యతలను సద్బుద్ధితో నెరవేర్చాలి. అల్లాహ్ కు భయపడుతూ ఆయా బాధ్యతలను నెరవేర్చవలెను. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఆయా హక్కులను నెరవేర్చవలెను. వర్తమాన ఖలీఫాకు సహాయకులుగా నిలబడవలెను. సాధ్యమైనంత వరకు ప్రజల విశ్వాసాన్ని పటిష్టం చేయడానికి, వారికి ప్రయోజనాలను కల్పించడానికి కృషి చేయండి. ఇలాంటి స్ఫూర్తిని ఏర్పర్చుకొని, ఆ స్ఫూర్తితో తమ బాధ్యతలను నెరవేర్చినచో అల్లాహ్ తాలా మీ పనులలో కూడ శు భములను కల్గిస్తాడు. అన్ని సందర్భాలలో మీకు సహాయకుడిగా నిలుస్తాడు. ఒకవేళ మనం ఇలా వ్యవహరించనిచో మనం దైవభీతికి దూరంగా వెళ్ళిన వారలము అవుతాము. అల్లాహ్ తాలాకు ద్రోహం చేసినవారము అవుతాము. వర్తమాన ఖలీఫాను మోసం చేసినవారము అవుతాము. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన వారము అవుతాము. తప్పు, ఒప్పు తెలియని ప్రజల విశ్వాసాలను నాశనం చేసిన వారలము అవుతాము.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "తమ బాధ్యతల పట్ల మరియు పదవుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించని వారు నిజమైన విశ్వాసులు. అనగా తమ బాధ్యతలను నిర్వర్తించడంలో, తమ వాగ్దానాలను చెల్లించడంలో ఏ చిన్న పొరపాటును జరుగకుండా, జాగ్రత పడుతూ నిర్వర్తించడం. " (జమీమ బరహీనే అహ్మదియ్య, భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 239-240)

మరొక చోట హుజూర్ (అ) ఇలా తెలిపారు. " మానవుని జన్మ రెండు రకాల ప్రత్యేకతలను కల్గిఉంటుంది. ఒక సుగుణవంతుడిగా వ్యవహరించడం. అనగా మానవుడు దేవుడు సూచించిన న్యాసాలను మరియు బాధ్యతలను సాధ్యమైనంత వరకు ఎలాంటి పొరపాటు లేకుండా చెల్లించడం. " బాధ్యతల హక్కును చెల్లించడంలో ఎలాంటి తప్పులు జరుగకుండా చూసుకోవడం. .. " ... ఇలా చేయడం తప్పని సరి." మరల ఇలా తెలిపారు. " ఇలా ఆచరించడం తప్పనిసరి. మానవుడు దేవుని దాసుల హక్కులను చెల్లించడంలో కూడ ఇలాగే వ్యవహరించవలెను. అనగా దేవుని హక్కులను దేవుని దాసుల హక్కులను చెల్లించడంలో నిష్టాపరతను అనుసరిస్తూ సుగుణవంతుడిగా వ్యవహరించాలి. ఇందులోనే ఆధ్యాత్మిక సౌందర్యం గలదు. "

(జమీమ బరహీనే అహ్మదియ్య భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 218)

ప్రతి పదవి దారుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా మనం మనలో ఆధ్యాత్మిక సౌందర్యాన్ని ఏర్పర్చుకోవాలి. పదవి దారులమైన మనమే అందరి కంటే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలకు ఉద్దేశపరులం.

ప్రతి అహ్మదీయుడు నిష్టాపరతను అవలంభిస్తూ ధర్మానికి ప్రపంచంపై ప్రాధాన్యతను ఇస్తానని వాగ్దానం చేస్తుంటాడు. కాని పదవి దారులు మరియు ఎవరికైతే జమాఅత్ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందో వారు అందరి కంటే ముందుగా తమ వాగ్దానాలను, బాధ్యతలను నిర్వర్తించాలి. మనపై ఉన్న బాధ్యతలను నిష్టాపరతతో చెల్లించుటకు అన్ని రకాలుగా, శక్తి సామార్ధ్యములను కూడగట్టుకొని నెరవేర్చుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా ఇందుకు మనకు అట్టి భాగ్యాన్ని కల్గించు గాకా!. (ఆమీన్).

(మల్ఫూజాత్ .. 1వ పేజీ తరువాత)

ఇతరులకు ప్రయోజనాలను చేకూర్చడం కోసము మరియు సానుభూతిని చూపడం కోసం తప్పకుండా త్యాగం చేయవలసి ఉంటుంది. కావున ఈ సూక్తిలో **లన్ తనాలుల్ బిర్రా హత్తా తున్ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్** లో ఈ త్యాగాన్ని గూర్చిన బోధనలు మరియు మార్గదర్శకాలే ఉన్నాయి.

కావున అల్లాహ్ మార్గంలో ధనమును ఖర్చు చేయడం కూడ మానవుని సౌభాగ్యముగా, నిష్టాపరతకు ప్రామాణికము మరియు అదృష్టముగా భావించ బడుతుంది. అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు జీవితంలో దైవ అంకితపు ప్రామాణికము, నిబంధనను చూసినచో అది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అవసరాన్ని తెల్పగానే వారు ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తాన్ని తీసుక వచ్చి సమర్పించడం అని తెలుస్తుంది.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 497, ప్రచురణ 2018, ఖాదియాన్).**

---

(తఫ్సీరే కబీర్...... 1వ పేజీ తరువాత)

దీని ద్వారా తెలియున దేమనగా ఇతరుల విషయాన్ని ప్రక్కకు పెట్టినచో వారి శిష్యులు కూడ వారిని మసీహ్ గా విశ్వసించుటకు సిద్ధముగా లేకుండెను. కేవలం ఒక సాధారణ ప్రవక్త అని మాత్రమే వారు అర్థం చేసుకున్నారు. కావున పిత్రూస్ విశ్వాసాన్ని చూసిన తరువాత వారికి సంతోషం కల్గింది.

ఈ సూక్తిలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మూసా (అ) ల స్వభావంలను కూడ పోల్చడం జరిగింది. హజ్రత్ మూసా (అ) త్వరగా ప్రశ్నించేవారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనంగా ఉండేవారు. ఎంతగా అనగా చివరికి అల్లాహ్ తాలాయే హుజూర్ (స) కు ఆ విషయాన్ని దైవవాణి ద్వారా తెలియజేసేవాడు. ఈ వ్యత్యాసమే ఇరువురి సమాజంలో కూడ ఉన్నది.

తౌరాత్‌ను క్షుణ్ణముగా పరిశీలించి చూసినచో ఇస్రాయీలీలు ప్రశ్నల మీద ప్రశ్నలు అడిగేవారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంను చూసినచో అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లు ఇలా తెలిపారు. ఎవరైన పరదేశీయుడు వచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏదేని ప్రశ్న అడిగినచో మేము కూడ అందుకు సమాధానంను వినేవారము కదా! అని ఎదరు చూస్తూ ఉండేవారము. ఒక విధముగా చెప్పదలచినచో వారు ఇంతగా గౌరవాన్ని మరియు సహనాన్ని వహించేవారు. స్వయముగా ప్రశ్నించేవారు కాదు. ఈ అంశాన్ని గూర్చి తెలియజేస్తూనే అల్లాహ్ తాలా **అం తురీదూన అన్ తస్అలూ రసూలకుం కమా సుఇల మూసా మిన్ ఖబ్లు** అని తెలిపాడు. అనగా ఏమిటి? మీలో కొందరు మూసా (అ) సమాజీకుల వలే ప్రశ్నించదలచారా? అలా ప్రశ్నించకండి!. వారి సమాజీకులు హజ్రత్ మూసా (అ) ను పదే పదే అల్లాహ్ వైపు శ్రద్ధ చూపమని, ప్రతి విషయంలో పదే పదే ప్రశ్నించమని ఒత్తిడి చేసేవారు. అందుకే ఆ అదేశాన్ని ఆచరిస్తూ అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్ లు గౌరవ విధానాన్ని అనుసరించసాగారు. స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థితి కూడ ఏ విధముగా ఉండేదనగా, అల్లాహ్ తాలా చెప్పిందే వినేవారు. లేనిచో మౌనంగా ఎదురు చూసేవారు. ఆపై వలా తఅజల్ బిల్ ఖుర్ఆని మిన్ ఖబలి అన్ య్యుఖ్జా ఇలైక వహ్యుహూ వ ఖుల్ రబ్బిజిద్‌ని ఇల్‌మా అనగా ఖుర్ఆన్ కరీంను దాని సమయానికి అనుగుణముగానే అవతరించనివ్వుము, దాని దైవవాణి రాకముందే నీవు ప్రశ్నించకుము, అంతేగాకా ఓ అల్లాహ్! నా విజ్ఞానాన్ని పెంచుము అని దుఆ చేయుము అనే అదేశాన్ని పాటిస్తూ ఉండేవారు.

(తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 476, ప్రచురణ 2010, ఖాదియాన్)

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జర్మనీ పర్యటన 2017.. మస్జిద్‌ల ప్రారంభోత్సవాల ప్రసంగాలు, అతిథుల అభిప్రాయాల వెల్లడి... దుఆల సూచనలు.

ప్రాపంచికపు పాత్రికేయులతో మరియు ముస్లిమేతరులతో నేను ఎప్పుడు కలిసినా, వారితో భేటి అయిన లేదా ప్రశ్నోత్తర కార్యక్రమాలు నిర్వహించినా వారు ఏదో ఒక విధముగా ప్రత్యక్షముగానైనా, పరోక్షముగానైనా నేడు ప్రపంచములో ఇస్లాం పట్ల వ్యాపించిన భయాందోళనలకు గల కారణాలు ఏమిటి? వాటిని ఏ విధముగా దూరము చేయువచ్చు?నని నన్ను ప్రశ్నిస్తుంటారు?. అంతేగాకా కొందరు మొహమాటముగా, మరి కొందరు నిర్మొహమాటముగా ఇందుకు గల కారణం బహుశా ఇస్లాం బోధనలే అని నెమ్మదిగా తమ అభిప్రాయాలను వ్యక్త పర్చుతుంటారు. ఈ క్రమములోనే నేను జర్మని పర్యటణలో ఉండగా ఒక పాత్రికేయుడు "ఇస్లాం వలన జర్మనిలో భయాందోళనలు పెరుగుచున్నవి" అని తన అభిప్రాయమును తెల్పుచూ, మరల మనపై సానుభూతిని కురిపించుటకు " ఈ భయాందోళన వలనే బహుశా ముస్లిమేతరులు ఇక్కడ నివసిస్తున్న ముస్లింపై దౌర్జన్యము చేయుచున్నారు" అని తనను తాను కాపాడుకుంటు "వీటిని మీరు ఏ విధముగా దూరం చేయగలరు" అని నన్ను ప్రశ్నించెను. ఇలాంటి ప్రశ్నలే మన జమాఅత్ ప్రచారానికి దోహద పడుతుంటాయి. ఒకవేళ భయాందోళనలు పెరుగుచున్నచో అందుకు కారణం ముస్లింలు అనబడే కొందరు పెద్దలు లేదా కొన్ని ముస్లిం సంస్థలు ఇస్లాం నామమున కొనసాగిస్తున్న దౌర్జన్యములు, తప్పుడు కార్యకలాపాల వలన పెరుగుచున్నవి. ముస్లితమేతరుల ప్రతికూల చర్చలు, వారి సురక్షణ విషయంలో ముసల్మానుల వలన వారికి కొన్ని భయాందోళనలు కలుగడం కూడ సహజమే. కాని మన వైపు నుండి ఈ విషయంలో ఎలాంటి ప్రతికూల ఖండనలు ఉండవు. ఉలమాలు లేదా పేరుగాంచిన పండితుల తప్పుడు శిక్షణల వలన మరియు ఇస్లాం బోధనలను సరిగా అర్థం చేసుకోకపోవడం వలన ఇలాంటి ఉగ్ర సంస్థలు, ఉగ్రవాదులు పుట్టుకొస్తున్నారు. ఈ విషయమును నేను పదే పదే గుర్తు చేస్తు వస్తున్నాను. అంతేగాకా ఇవన్నియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి ప్రకారమే జరుగుచున్నవి. ( సహీ బుఖారి, కితాబుల్ ఇల్మ్, హదీస్ 100) ఇలాంటి కాలంలోనే మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అవతరించెదరు అను మరొక భవిష్యవాణి గలదు. వారు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు ప్రపంచములో వ్యాపింప జేయుదురు. కావున మా విశ్వాసం ప్రకారం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులే భవిష్యవాణిలో పేర్కొనబడిన మసీహ్ మౌవూద్. ఇందు మూలముగా శాంతి సామరస్యములతో కూడిన ఇస్లాం బోధనలను ప్రపంచ వ్యాప్తముగా వ్యాపింపజేయమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాకు బోధించిన విధముగానే మా ఖండన యుండును. కావున వారి బోధనలను అనుసరించే ప్రపంచములోని అన్ని ప్రాంతాలలో ఇస్లాం ప్రచారం చేయుచున్నాము. వీటితో పాటు ఉగ్ర దాడుల వలన , ఈ పశ్చిమ దేశాలలో ముస్లిమేతరులపై చేయుచున్న దాడుల వలన ఇక్కడి వారికి ఇస్లాం బోధనలపై కొన్ని అనుమానాలు గలవు. వాటిని దూరం చేయుటకు మనము చాలా వరకు కష్టించవలసి యుండును. అందుకై మనము ఒక ప్రణాళికను కూడ రూపొందించుకోవాలి.

అన్ని రకాల దౌర్జన్యాలు, ఉగ్ర కార్యకలాపాలు, ఇతరులను బాధలకు గురి చేయు పనులన్నియు ఇస్లాం బోధనలకు విరుద్ధమైనవని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు బోధించిరి. అంతేగాకా "దేవుని సుగుణాలన్నింటిని అలవర్చుకోవడం వలనే మానవుడు శాశ్వత జీవితం పొందగలడని ప్రపంచము ఆవిర్భవించిన నాటి నుండి ప్రపంచములో అవతరించిన సత్పురుషులందరు సాక్ష్యమిచ్చినట్లు" వారు (అ) మనకు బోధించిరి. కావున దేవుని సుగుణాలను, లక్షణాలను అలవర్చుకొనుము, వాటి ద్వారనే మానవునికి శాశ్వత జీవితం లభించగలదు. పైగా "మానవుని శారీరక, ఆధ్యాత్మిక ఎదుగుదల కూడ శాంతి ప్రధమైన చెలిమలతో కూడిన దేవుని పరిశుద్ధ సుగుణాలను అనుసరించుటలోనే గలదు"అని కూడ వారు తెల్పిరి. అందుకే ప్రతి ముస్లిం వ్యక్తి దేవుని సుగుణాలను అలవర్చుకోవాలని, అతని లక్షణాలకు అనుగుణముగా నడుచుకోవాలని శాంతిప్రధాత అయినా అల్లాహ్ ఆశిస్తున్నాడు. పవిత్ర ఖుర్ఆన్ కూడ ఈ విషయమునే ఆదేశిస్తున్నది.

" వారు (అ) మరల ఇట్లు తెల్పిరి: "అందుకే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌ను కూడ ఫాతిహా ఆధ్యాయములో గల "**అల్ హంద్ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్**" అనే సూక్తితో ప్రారంభించెను. అనగా ఆ స్వచ్ఛమైన, సంపూర్ణమైన లక్షణాలన్నియు సర్వ లోకాల సంరక్షకుడైన ఆ అల్లాహ్‌కే ప్రత్యేకమై యున్నవి". మరల ఇట్లు తెల్పిరి: " ఆలమ్ యొక్క అర్థంలో వివిధ జాతులు, వివిధ ప్రాంతాలు, వివిధ దేశాలను కూడ పేర్కొనవచ్చును."

(పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 440)

మరల ఇట్లు తెల్పిరి: " ఎలాంటి చర్చ లేకుండ స్వీకరించదగిన విషయమేమనగా, ఆ సకల లోకాల సంరక్షకుడు, సంపూర్ణుడు, స్వచ్ఛతగల దేవున్ని విశ్వసించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. అతని పోషణ తత్వం కేవలం ఒకే జాతి, ఒకే కాలానికి, ఒకే ప్రాంతానికి పరిమితం కాలదు. అతడు సర్వ జాతులకు, సకల లోకాలకు, అన్ని ప్రాంతాలకు, అన్ని కాలాలకు పోషకుడే. శుభములన్నియు అతని నుండే వెలువడును. అన్ని రకాల శారీరక, ఆధ్యాత్మిక శక్తులన్ని అతని నుండే చేకూరును. అతని ద్వారనే సమస్త జీవరాశులు పోషించబడుచున్నాయి. ఉనికిలన్నింటికి అతడే ఆధారం."

(పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 442)

సకల లోకాల సంరక్షకుడనే సుగుణానికి అర్థం, విశ్లేషణ ఇది. మరల వారిట్లు తెల్పిరి: " మన ఆరాధ్యదైవంధీ లక్షణాలు, సుగుణాలు ఉన్నచో మనము కూడ వాటిని తప్పక అనుసరించాలి."

(పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 443)

ఈ లక్షణాలను, ఈ సుగుణాలనే ప్రతి స్వచ్ఛమైన ముస్లిం అలవర్చుకోవాలి.

ఈ వివేకమును, విజ్ఞానమును పవిత్ర ఖుర్ఆన్ బోధనల ఆధారముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు నేర్పించెను. ప్రపంచములో శాంతి, సామారస్యములను పెంపొందిస్తూ, వ్యాపింపజేయుటకు ఈ విధానమే ఉత్తమం. ఈ బోధనలే ప్రపంచములో సంధిని చేకూర్చగలవు. ఈ సందేశమునే అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరు ప్రపంచ నలు మూలలో వ్యాపింపజేయుటకు కృషి చేస్తుంటారు. ఇకపై అధికముగా కృషి చేయవలెను.

కొందరు వ్యక్తులు తమ నడవడిక, ఆచరణల ద్వారా ఇస్లాం నామమున ఉపద్రవమును సృష్టించుటకు ప్రయత్నిస్తున్నచో అందుకు కారణం అల్లాహ్ తాలా ముస్లిం సమాజానికి అందించిన బోధనలు కాదు, కేవలం అలాంటి వారు ఇస్లాం బోధనలకు దూరముగా ఉండడం మరియు నేటి కాలంలో అల్లాహ్ తాలా అవతరింపజేసిన ఒక సత్పురుషున్ని ,ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసున్ని విశ్వసించకపోవడమే అందుకు గల ముఖ్య కారణం.

కావున ఈ బోధనలను అనుసరిస్తూ మనము ప్రపంచీకులకు శాంతి




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

స్థాపనకు, సోదరభావమును పెంపొందిచుటకు, సంధిని ఏర్పాటు చేసుకొనుటకు తగిన మార్గాలను చూపిన ప్రతిసారి సభ్యత గల ముస్లిమేతరులలో అధికులు "ఇస్లాం బోధనలు ఎంతో ఉత్తమముగా ఉన్నాయని" నిస్సంకోచముగా కొనియాడుదురు. కావున ఇలాంటి భావాలను నా జర్మనీ పర్యటణలో, అనేక కార్యక్రమాలలో, మస్జిద్‌ల ప్రారంభోత్సవంలో కూడ కొందరు ముస్లిమేతరులు వ్యక్తపర్చిరి.

వాల్ఫ్‌హట్ పట్టణములో మస్జిద్ బైతుల్ ఆఫియత్ ప్రారంభోత్సవ సమావేశానికి మరొక పట్టణం బసేల్ నుండి వచ్చేసిన ఒక డాక్టర్ గారు ఇట్లు తెల్పిరి: శాంతియుత జీవనం కోనసాగించు ముస్లింల అన్వేషణలో నేను జీవితమంతయు గడిపాను, కాని నేడు మీరు నా కోరికను పూర్తి చేసారు. నేడు మీతో నాకు పరిచయం ఏర్పడినందున నాకు నేను ఎంతో అదృష్టవంతునిగా భావించుకొనుచున్నాను.

ఇటలీ దేశపు నుండి ఒక మహిళ తన స్నేహితురాలితో ఈ సమావేశంలో పాల్గొనిరి, వారిట్లు తెల్పిరి: నా స్నేహితురాలు ఈ కార్యక్రమములో పాల్గొనుటకు సంకోంచించుచుండెను. అందుకు గల కారణం ఇస్లాంను గూర్చి వారికి చెడు అభిప్రాయము కలదు. కాని ఈ కార్యక్రమములో పాల్గొన్న తరువాత, జమాఅత్ అహ్మదియ్య ఇమాంతో భేటి అయిన పిదప వారి ఆలోచనలు పూర్తి స్థాయిలో మారిపోయినవి. అంతేగాకా నా స్నేహితురాలు వెంటనే తన ముస్లిం స్నేహితురాలికి "మీ ధర్మము ఇంత అందమైనదని నాకు నేడే తెలిసినదని" కూడ ఫోన్ ద్వారా సందేశమును పంపినది.

బూసేనా ప్రాంతము నుండి విచ్చేసిన ముగ్గురు మహిళ విద్యావంతురాల్లు న కార్యక్రమములో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ ఇలా తెల్పిరి: ఈ కార్యక్రమము నేటి ప్రపంచ క్లిష్ట పరిస్థుతులలో విశ్వ శాంతి స్థాపనకై ఒక జ్యోతి వలే క్రియాశీలత పోషించును. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు తమ ప్రసంగంలో పరస్పర ప్రేమాభిమానాలను కల్గియుంటూ, పొరుగు వారి హక్కులను చెల్లించవలెనని ఉపదేశించిరి.

మరల మరొక అతిథి ఇట్లు తనఅభిప్రాయమును వెల్లడించెను: "మీ సమావేశంలో పాల్గొనడం వలన నేను కూడ కొన్ని శుభములను పొందగలిగాను. ఈ కార్యక్రమములో పాల్గొనడం ఎంతో గౌరవముగా భావిస్తున్నాను. ఒకవేళ నేను ఈ కార్యక్రమానికి రానిచో ఎంతో విలువైన సంపధను కోల్పోయేవాడిని, జమాఅత్ అహ్మదియ్య వలన నాకు స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చిన అవగాహన ఏర్పడినది. ఈ ఇస్లాం టీ.వి లో చూపిన ఇస్లాంనకు పూర్తి భిన్నముగా ఉన్నది. ఇక్కడ నాకు కేవలం, ప్రేమా, అభిమానాలే లభించాయి. కేవలం పదాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకముగా కూడ ప్రేమాభిమానాలను చూపించువారు, ఏ మాత్రం ద్వేషము కల్గని వారు ఎందరినో కూడ నేను కలిసారు." కావున ప్రతి అహ్మదీయుని నడవడిక, ప్రవర్తన కూడ ఒక నిశబ్ద ధర్మ ప్రచారము చేయును.

మరొక అతిథి తమ అభిప్రాయాలను ఈ విధముగా తెల్పిరి: మనమందరం ఒకే ఆరాధ్యదైవాన్ని విశ్వసించుతున్నామని నేటి వరకు నేను ఆలోచించేవాడిని. కాని వివిధ ధర్మలు వివిధమైన మార్గాలను చూపాయని నేను భావించేవాడిని. కాని ఈ కార్యక్రమానికి విచ్చేసాక తెలిసినదేమనగా, ధర్మములన్నియు ఇంచు మించు ఒకే మార్గమును చూపినాయి. ఈ విషయంను జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ఎంతో ఉత్తమమైన రీతిలో మనకు వివరించిరి." మరల ఇట్లనెను: " అంతేగాకా జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ఉగ్ర చర్యలు నిర్వహించు వారిని, దాఇష్ కార్యకలాపాలు చేపట్టు వారిని ముస్లిం సమాజం నుండి వేరు చేయుచూ, వారి చర్యలకు ఇస్లాం బోధనలకు ఎలాంటి సంబంధము లేదనే విషయమును ఎంతో స్పష్టముగా వివరించడం కూడ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నది. వాస్తవానికి అల్లాహ్ నామముపై ప్రపంచములో విపత్తును సృష్టించు వారితో మీకు ఎలాంటి సంబంధము లేదు. ఇది కేవలం ఇస్లాం బోధనలకు దూరంగా ఉన్నవారి పనియే. కావున ప్రేమతో, సోదరభావంతో మనమందరం ఏకమై ఈ కార్యకలాపాలను వ్యతిరేకించాలి. దేవునిపై విశ్వాసం లేని వారే ఇతరులను అన్యాయముగా హతమార్చేదరని మీరు తెల్పిన విషయం నాకు ఎంతగానో నచ్చినది. ఎందుకనగా అమాయకులను హత మార్చడం అనగా తమ విశ్వాసాన్ని తామే అంతమొందించు కోవడమని అర్థం. "

క్రమ శిక్షణ పొందిన మన అహ్మదియ్య చిన్నారులు కూడ పరిసరాలను ఎంతగా ప్రభావితం చేయుదురనగా ఇతరులు వ్యక్తపర్చకుండా ఉండలేక పోవుదురు. ఈ విషయమును గూర్చి ఒక మహిళ అతిథిరాలు ఈ విధముగా తన అభిప్రాయమును వ్యక్తపర్చిరి: నేను ఎంతో కృతజ్ఞతను తెల్పుచున్నాను. నా కుమారుడికి అహ్మదియ్య బాలలతో స్నేహం గలదు, అహ్మదియ్య బాలలతో స్నేహము ఏర్పనడిన తరువాత నా కుమారుడిలో నేను ఎంతో మార్పును, ఎన్నో ఉత్తమ లక్షణాలు వీక్షించాను. అందుకే నాకు మీ బోధనలను గూర్చి తెలుసుకోవాలనే ఆకాంక్ష కల్గినది. నా కుమారుని మిత్రులు ఎంతో సంస్కర్ణ గలవారని, ఇతరుల శ్రేయస్సు కోరువారని నాకు ఇక్కడికి వచ్చిన తరువాత తెలిసినది.

ఈ నిశబ్ధ ధర్మ ప్రచార ప్రభావం అహ్మదీ బాలబాలికల తల్లిదండ్రులపైఎంతో బాధ్యతను వేయుచున్నది. కావున వారి పిల్లల క్రమ శిక్షణ ప్రామాణికమును పెంచుకోవాలి, అంతేగాకా అహ్మదియ్య బాలలు ఎల్లప్పుడు పరిసరాలను ప్రభావతం చేయునట్లుగా, ప్రపంపు చెడు అలవాట్ల నుండి దూరం ఉండుటకు తల్లిదండ్రులు దుఆ చేస్తుండాలి. ఈ మంచి అలవాట్లు రాబోవు కాలంలో ఇన్షా అల్లాహ్ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయుటలో కీలక ప్రాతను పోషించును. ఒకవేళ మన అహ్మదీ బాలలు,ఇస్లాం బోధనలకు అనుగుణముగా తమ నడవడికను మార్చుకొనుచు ఇతరులతో ఆడుకోవడం ప్రారంభించినచో వారి ముస్లిమేతర మిత్రులు వీరి సుగుణాలను చూసి తప్పకుండా అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తారు.

అదే విధముగా ఆగ్స్ బర్గ్ అనే మరో పట్టణంలో కూడ ఒక మస్జిద్ ప్రారంభోత్సవం జరిగినది. పెద్ద పట్టణం కావడం వలన మన సమావేశంలో అనేక మంది ప్రముఖులు , విద్యావేత్తలు, రాజకీయ నాయకులు కూడ పాల్గొనిరి. ఒక అతిథి తన అభిప్రాయమును వెల్లడిస్తూ ఇట్లు తెల్పిరి: నేడు వ్యాపింపజేయుచున్న ఈ సందేశము ఎంతో ఉత్తమమైనది. ఈ సందేశము ముస్లిం దేశాలలో గల ముస్లింలందరికి చేరవలెననునదే నా కోరిక. ఈ సందేశము ద్వారా ప్రపంచములో శాంతి ఏర్పడును. ముస్లిం దేశాలు, ముస్లిం ప్రజలు ఈ విషయమును అర్థం చేసుకున్నచో ఎంత భాగుండును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసుని ద్వారా జరుగుచున్న ఇస్లాం పునర్:వైభములో ముస్లింలు, ముస్లిం దేశాలు పాల్గొని ఆటంకాలు, వ్యతిరేకతలు, శత్రుత్వములు ఏర్పటూ చేయకుండా తమ వంతు సహాయమును అందించినచో ఎంత బాగుండేది.

ఒక జర్మన్ స్కూల్ ఉపాధ్యాయురాలు తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: మా స్కూల్‌లో ఇస్లాంను గూర్చి పిల్లలు అడుగే ప్రశ్నలకు కూడ నేను సమాధానం ఇవ్వలేకుంటిని. ఎందుకనగా మీడియా కేవలం

**128 వ జల్సా సాలానా ఖాదియాన్**

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 128వ జల్సా సాలానా ఖాదియాన్ కొరకు 29, 30, 31 డిసెంబర్ 2023 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

ఇస్లాంను గూర్చి చెడునే ప్రసారం చేస్తుంది. కాని నేడు జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారి ప్రసంగం ద్వారా ఇస్లాంను గూర్చి ఎన్నో విషయాలు తెలిసినవి. కావున ఇక నేను పిల్లలకు స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చి తెలుపెదను.

మరొక మహిళ అతిథి ఇట్లనెను: మీ ఖలీఫా గారి ప్రసంగం నా హృదయాన్ని ఎంతో ప్రభావితం చేసినది. ఇస్లాం బోధనలు ఇంత అందముగా, ఉత్తమముగా ఉంటాయని నేను ఊహించలేకుంటిని. ఈ విషయాలన్ని విన్న తరువాత ఇంత గొప్ప, అందమైన ఇస్లాం బోధనలు ఉన్నా కూడ ఇస్లాంను ఎందుకు నిందుస్తున్నారనే ప్రశ్న నా మదిలో తలెత్తుతుంది. మీ ఇస్లాం ప్రపంచమంత వ్యాపించాలని, అందరికి ఈ సందేశము చేరాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఆగ్స్ బర్గ్ యూనివర్సిటికి చెందిన ఒక ప్రొఫేసర్ ఇట్లనిరి: జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు తెల్పినదే సరైన ఇస్లాం అయినచో మీకు ఖచ్చితముగా విజయము చేకూరుతుంది. వీరు ఎంతగా ప్రభావితులైనారనగా, వారి యూనివర్సిటిలో ఒక ప్రదర్శనను కూడ ఏర్పాటు చేయాలని కోరుకొనిరి. అంతేగాకా జమాఅత్ అహ్మదియ్య ఒక ప్రత్యేకను ఏర్పర్చుకోవాలని, జమాఅత్ సందేశము ప్రతి ఒక్కరికి చేరాలని కూడ వారు తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి.

మరొక అతిథి ఇలా తెల్పెను: " అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు నేడు ధార్మిక దీప్తితోనే గాకా, ప్రాపంచిక కోణంలో అధ్యానం చేస్తు నేటి సమస్యలన్నింటికి ఒక పరిష్కార మార్గమును చూపిరి. నేడు ఈ పరిష్కార మార్గం మనందరికి చాలా అవసరం." మరొక అతిథి ఇట్లునిరి: ఒకవేళ మనమందరం కలసి కట్టుగా, పరస్పర సహకారంతో ఐక్యమత్యముగా ముందుకు సాగినచో మనలో గల భయాందోళనలను మనము పారద్రోలవచ్చును . ఈ ఆలోచన కూడ ఎంతో ఉత్తమమైనది.

మరొక అతిథి ఇట్లు తెల్పిరి: " ఇస్లాం విద్వేశపూరిత బోధనలు చేయునని ప్రపంచమంతయు ప్రచారం చేస్తుండగా, ఈ కార్యక్రమములో వారి ప్రచారానికి భిన్నముగా ముస్లింలు శాంతి, సామారసస్యాలపై ప్రసంగించడం నన్ను ఎంతో ప్రభావితున్ని చేసింది."

మరొక అతిథి ఇట్లు తెల్పిరి: " ఇస్లాం ధార్మిక స్వేచ్ఛకు ఎంతటి ప్రాముఖ్యత నిస్తున్నదో నేటి ప్రసంగంలో విన్నాక నాకు తెలిసింది. ఈ జమాఅత్‌తో నాది ఇదే మొదటి పరిచయం. అయినా కూడ ఈ సమావేశం నాకు ఎంతో మనశాంతిని, సంతృప్తిని ఇచ్చింది. కావున నాలో ఆసక్తి పేరుగుతన్నది. ఇకపై మీ మస్జిద్‌కు రావడానికి కూడ ప్రయత్నిస్తాను. అంతేగాకుండా ఇంటర్నేట్‌పై కూడ మీ గురించి మిక్కిలి సమాచారాన్ని సేకరించుటకు ప్రయత్నించెదను.

ఒక మహిళ డాక్టర్ ఇట్లనిరి: "హృదయమును ప్రభావితం చేయు ప్రసంగము ఇది. ఇందులో కేవలం ప్రేమాభిమానాలు మాత్రమే గలవు. ఒకవేళ మనలో గల ప్రతి ఒక్కరు ఇస్లాం బోధనల ప్రకారం తమ పొరుగువారి పట్ల గౌరవముగా మెలిగినచో ఈ ప్రపంచము ఎంతో అందముగా మారును."

మరొక మహిళ అతిథి ఇట్లనిరి: "పొరుగు వారి హక్కులను గూర్చి వివరించడమైనది. నాకు ఈ విషయము ఎంతగానో నచ్చినది. ఒకవేళ మనము ఈ సందేశములో పేర్కొనట్లుగా ఒక భాగమును అనుసరించిన కూడ ఈ ప్రపంచము ఎంతో శాంతి యుతముగా, సుఖమయముగా యుండును. "

పోలీస్ శాఖకు చెందిన ఒక తుర్క్ అతిథి తనఅభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "నేటి కార్యక్రమము మరియు ఇమాం గారి ప్రసంగముతో నేను ఎంతో ప్రభావితున్ని అయినాను. ఒకవేళ మీరు అనేక చోట్ల ఈ విధమైన సమావేశాలు నిర్వహించినచో అతి తొందరలో మీకు విజయము చేకూరును. మరల ఇట్లనిరి: నేను పోలీస్‌ను, ఇంతటి కట్టుదిట్టమైన వ్యవస్థను ఇంతవరకు నేను ఎక్కడా చూడలేదు. మీ ఏర్పాట్లను చూసి నేను చాలా నేర్చుకున్నాను."

రోహిన్‌హాం ప్రాంతానికి చెందిన మరొక అతిథి తెల్పిరి: "మేము ఇక్కడికి వచ్చాక కూడ మేము మా వారితో ఉన్నామనే భావనే మాలో కల్గుతుంది. క్రైస్తవుల కార్యక్రమాలకు కూడ నేను వెళ్ళేవాడిని, కాని అక్కడ నాకు ఇలా మన వారు అనే భావనయే కల్గలేదు. ఈ విషయంలో క్రైస్తవుల మీ వద్ద చాలా వరకు నేర్చుకోవచ్చును."

ఒక క్రైస్తవుడు స్వయముగా క్రైస్తవులు మీ నుండి చాలా నేర్చుకోవలసి యున్నదని, అది కూడ గుణగణాలలో అని స్వీకరించడం చాలా గొప్ప విషయం. మన యువకులలో విశ్వాసం రెట్టింపు కావాలి. ఏ విషయంలో కూడ మన వారు ఆందోళన చెందకూడదు. తాము ముస్లింలము అనే విషయాన్ని దాచుకోవలసిన అవసరం లేదు. భాహ్యముగా ఇస్లాం బోధనలను ప్రపంచానికి తెలియ జేయుటకు ప్రయత్నించాలి.

రోహిన్‌హాం ప్రాంతంలోనే ఒక మస్జిద్‌కు శంకుస్థాపన చేయడమైనది. ఆ కార్యక్రములో ఒక అతిథి ఇలా తెల్పిరి: "ఖలీఫా గారు ఎంతో స్పష్టముగా, ప్రతి ఒక్కరు ఆలోచించు విధముగా నేటి ప్రాపంచిక పరిస్థితులను గూర్చి హెచ్చరించడం జరిగినది. ప్రత్యేకించి ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను గూర్చి తెలియజేయడం జరిగినది. ఇది ఎంతో హర్షించదగిన విషయం".

మరొక అతిథి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: " నేను మొదటిసారి మీ కార్యక్రమములో పాల్గొనుచున్నాను. రోహిన్‌హాంలో జమాఅత్ తనకంటూ ఒక స్థానాన్ని స్థాపించుకున్నదని ఈ కార్యక్రమముతోనే అర్థం అవుతుంది. త్వరగా మీ మస్జిద్ పూర్తి అయినచో దానిని వీక్షించాలని నేను కోరుకొంటున్నాను." అనగా మస్జిద్ పూర్తి అయినచో వ్యతిరేకత ఎదురుకావచ్చును. లేదా కాకపోవచ్చును. ప్రచారం జరిగిన తరువాత పరిస్థితులు ఎలా ఉండునో తెలిసి వచ్చునని వారి ఆలోచన.

: మన కార్యక్రమములో పాల్గొన్న మరొక అతిథికి మహిళల హక్కులను గూర్చి, శాంతిని గూర్చి కొన్ని అనుమానములు ఉండెను. పైగా మీ ఖలీఫా గారు ప్రపంచ శాంతికోసం ఏ విధమైన ప్రయత్నములు చేస్తున్నారని ప్రశ్నించెను. కాని నా ప్రసంగం ఆలకించిన తరువాత" నాలో తలెత్తుచున్న ప్రశ్నలన్నింటికి సమాధానం ఖలీఫా గారి ప్రసంగములో నాకు లభించాయి. పైగా నాలో ఉన్న భయాందోళనలు కూడ దూరమైనాయి. మీరు శాంతికే రాయబారులు. ముస్లింలందరు ఈ బోధనలను అనుసరించాలి. నేను నా ప్రాంతములో మీ ఈ సందేశాన్ని పూర్తి స్థాయిలో వ్యాపింప జేయుటకు ప్రయత్నేంచెదను" అని కూడ తెలిపెను.

సిరియాకు చెందిన ఒక మిత్రులు ఇట్లనిరి: " ముస్లిమేతర సోదరులు ఇక్కడికి వచ్చి అల్లర్లు చేయుదరనే భయం నాలో ఉండెను. అయినా కూడ మీరు ఇతర ముస్లింల కన్న ఎంతో ఉత్తమముగా ఇస్లాం బోధనలను గూర్చి ప్రసంగించారు." మరల ఇట్లనెను: జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు నేడు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను ఇక్కడ వినిపించిరి. నేను మొదటిసారిగా అహ్మదియుల కార్యక్రమములో పాల్గొన్నాను. నేను ఇప్పుడు అధికముగా ఇస్లాంను గూర్చి అధ్యాయనం చేయాలను కుంటున్నాను. బహుశా ఒక రోజు తప్పకుండా నేను బైఅత్ చేసి మీ జమాఅత్ చేరిన ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు. నేను ఇచటకు రాక ముందు అహ్మదీయులు ఖుర్ఆన్ వేరుగా ఉంటుందని విన్నాను. కాని ఇక్కడికి వచ్చాక ఆ విషయం అసత్యమని నిరూపితమైనది. "

"అహ్మదీయుల కార్యక్రమములో పాల్గొనడం ఇదే మొదటిసారి. ఇంతకు ముందు జమాఅత్‌ను గూర్చి నాకు అంతగా విజ్ఞానం ఉండేది కాదు. కాని నేడు నేను చాలా ప్రభావితుడినైనాను. మస్జిద్‌లను ఉగ్రవాదులను తయారుచేయడానికి నిర్మిస్తారని నాకు తెలిసింది. కాని అది అసత్యమైనదని నేడే నాకు తెలిసినది. ఇక్కడ మస్జిద్ నిర్మించడం వాస్తవముగా నాకు సంతోషమును కల్గిస్తుంది. ఈ మస్జిద్ శాంతికి నిలయం కావలెను" అని మరొక అతిథి తన అభిప్రాయమును వెల్లడించెను.

మరొక మహిళ అతిథి " నేను మొదటి సారిగా జమాఅత్ సమావేశంలో పాల్గొనుచున్నాను. ఎంతో ప్రశాంతమైన వాతవరమును సృష్టించిన సమావేశం ఇది. ఇక్కడ కేవలం ప్రేమాను రాగాలను గూర్చి మరియు స్వేచ్ఛ స్వాతంత్రములను గూర్చి ప్రసంగించిరి. ఈ విషయాలు నన్ను ఎంతగానో

ప్రభావితం చేశాయి." అని తెల్పిరి.

అదే విధముగా మార్ బార్గ్ అను పట్టణంలో ఒక నూతన మస్జిద్‌కు శంకుస్థాపన చేయడం జరిగినది. అక్కడి కార్యక్రమములో పాల్గొన్న ఒక మహిళ ఇట్లనిరి: పొరుగు వారి హక్కులను గూర్చి సందేశాన్ని అందించడం వలన నేను ఎంతో ప్రభావితురాల్ని అయినాను. ఒక క్రైస్తవరాలిగా నేను కోరునదేమనగా, క్రైస్తవులు కూడ ఈ బోధనలను అనుసరించినచో ఎంతో భాగుండును.

మరొక మహిళ అతిథి తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారి ప్రసంగంలో మహిళల ఉన్నత స్థానమును గూర్చి ప్రసంగించడం అందమైన ధార్మిక బోధనలకు ఎంతో నిదర్శనం. మీ ధర్మములో పురుషులకు, మహిళలకు సమాన హక్కులు గలవు. ఈ విషయము నాకు ఎంతగానో నచ్చినది."

లార్డ్ మేయర్ గారు తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఇలా తెల్పిరి: విచారకరమైన విషయం ఏమిటనగా ముస్లింపై ఎన్ని ఆరోపణలు చేయుచున్నారనగా, చివరికి వారు తమను తాము ఆరోపణలనుండి రక్షించుకొనుటకు తప్పకుండా సమాధానం ఇచ్చుకోవలసి వస్తున్నది. కాని ఒకవేళ ఈ పశ్చిమ దేశానికి చెందిన ఒక హిందువు లేదా క్రైస్తవుడు ఇతరులపై దౌర్జన్యం చేసినచో గత కొన్ని రోజుల క్రితం నార్వేలో ఒక క్రైస్తవుడు క్రైస్తవ ధర్మము పేరున హత్యచేసినచో ఎవరు కూడ ఈ చర్యను వారి ధర్మము వైపు చూపలేదు.

మరొక అతిథి జూలియా గారిట్లు తమ అభిప్రాయమును తెల్పిరి: ఎంతో ప్రశాంతముగా సాగుతున్న ఈ కార్యక్రమములో ప్రసంగ అంశం కూడ నన్ను ఎంతగానో అబ్బురపర్చినది. మనము భక్తుల హక్కులను నెరవేర్చనిచో దేవున్ని ఆరాధించి ఏం ప్రయోజనం. నేను ఇక్కడికి రాక ముందు వరకు ఇస్లాం సార్వ్యపరమైన, హింసాత్మక బోధనలను బోధించునని నమ్మేదానిని. కాని నేటి ఈ కార్యక్రమము నా మదిలో ఇస్లాం పట్ల గల చెడు ఆలోచనలన్నింటిని దూరం చేసినది. అంతేగాకా నేడు నేను ఇస్లాం యొక్క శాంతి, సోదరభావంతో కూడిన బోధనల పట్ల అవగాహనను కల్గి యున్నాను.

మరొక అతిథురాలు ఇలా తెల్పిరి: నేటి అంధాకార సమయంలో ఈ సందేశం ఆకాశంలో ఒక వెలుగు వలె ప్రకాశించుచున్నది. మానవత్వంను గూర్చి మీరు ప్రసంగించగా నా కన్నులలో కన్నీరు కారాయి.

మార్గ్‌బర్గ్ నుండి వచ్చిన మరొక అతిథుడు ఇట్లు తెలిపెను: ఇస్లాం ధార్మక స్వేచ్ఛకు అనుమతి నిచ్చినదనే విషయంను తెలుసుకున్న నేను ఎంతో ప్రభావితుడినైనాను. ఇలాంటి బోధనలు గల మరొక ధర్మమును నేను ఇంత వరకు చూడలేదు. అన్ని ధర్మాలు కేవలం తమ ధర్మము వరకు పరిమితమైనాయి కాని ఏ ధర్మము కూడ ఇలా ఇతర ధర్మముతో సంబంధాలు కొనసాగించాలనే అభిప్రాయమును కల్గిలేవు.

మార్గ్ బర్గ్ పట్టణంలో పని చేయున్న మరొక ప్రభుత్వ ఉద్యోగి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించినది: పొరుగు వారిని హక్కులను నెరవేర్చు విషయంలో ఇస్లాం ఆదేశాలను ఒక క్రైస్తవరాలిగా సగౌరవముగా స్వీకరిస్తున్నాను.

మేయర్ కార్యలయపు ఒక అధికారి ఇలా తెలుపెను: నేను ఏ ఏ విషయాలను గూర్చి చర్చించాలని ఆలోచించానో ఆ విషయాలన్ని ఇక్కడ చర్చింబడ్డాయి.

ఒక పెద్ద వయస్సుకు చెందిన అతిథి నేను వేధికపైకి రావడానికి ముందే తమ అభిప్రాయమును తెలుపడం ప్రారంభించెను, తన అభిప్రాయములో 6:30నకు నేను మరొకరిని కలువ వలసి యున్నది. కావున నేను సమయం కాగానే వెళ్ళిపోవుదునని చెప్పెను. నేను నా ప్రసంగం ప్రారంభించగా సమయం చూసుకొని వెళ్ళిపోవుటకు నిలబడెను కాని మరల హెడ్‌ఫోన్ తగిలించుకొని నా ప్రసంగమునంతయు శ్రద్ధగా వినెను.

కొన్ని సందర్భాలలో లేదా అనేక సందర్భాలలో ఈ విధముగానే జరుగుతుంటుంది. మనము కొద్ది పాటి ప్రయత్నం చేసినచో అల్లాహ్ తాలా వారిని బలవంతముగా కూర్చొబెట్టి వారికి మన సందేశమును వినునట్లు చేయును. అక్కడ అందరు ఇలాంటి వారే, వారికి చెందిన కొన్ని సంఘటణలను మీకు వినిపించెదను.

ఫిన్ లాండ్ దేశానికి చెందిన ఒక మహిళ అతిథిరాలు తన 9 సంవత్సరాల కుమారుడితో మన కార్యక్రమమునకు వచ్చినది. వారిట్లనిరి: నేను నా చిన్న కుమారిడితో ఈ కార్యక్రమమునకు వచ్చాను. ఇతను కూడ మీ ప్రసంగం వినాలి అనేది నా కోరిక. మీ ప్రస్తావించుచున్న మీ ధార్మిక బోధనలను గూర్చి కూడ ఇతడు తెలుసుకోవాలి. అంతేగాకా మీ వలే ఉత్తములుగా మారవలెను. మరల ఇట్లనిరి: నేను ప్రసంగంతో ఎంతో ప్రభావితురాలినైనాను. నా దృష్టిలో ఇదే స్వచ్ఛమైన ఇస్లాం. మిగిలిన ముస్లింలందరు కూడ వీరినే అనుసరించాలి. ప్రత్యేకించి ఇస్లాం ధర్మములో గల ధార్మిక స్వేచ్ఛ, పొరుగు వారి హక్కులను నెరవేర్చు విషయాలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. మీ ఈ సందేశం, మీ బోధనలను అసత్యమైనవి కావు. నా మనోవాంచ ఏమిటనగా మీ ఇమాంలు ఎవరైన సరే నా ఈ 9 సంవత్సరాల కుమారుడికి ఖుర్‌ఆన్ నేర్పించాలి. ఇతడు పవిత్ర ఖుర్‌ఆన్ పఠణం చేస్తూ, తనలో పవిత్రతను ఏర్పర్చుకోవలెను. ఇలాంటి స్థాయి వరకు కూడ వారు ప్రభావితులవుతుంటారు. ఇప్పుడు చెప్పండి ఇది మానవుని కార్యమా?. వాస్తవానికి అల్లాహ్ తాలాయే వారి స్వభావంలో ఈ విధమైన మార్పులు తీసుకవస్తున్నాడు. కావున నేడు మనము ఈ అవకాశంను సద్వినియోగ పర్చుకొని వారిని అల్లాహ్ తాలాకు సామిప్యులను చేయాలి.

మరొక మహిళ ఇట్లు తమ అభిప్రాయమును వెల్లడించిరి: పొరుగు వారిని గూర్చి ఇస్లాం ఆదేశాలు ఎంతో అద్భుతముగా ఉన్నాయి. " మా ధర్మములో కూడ ఇలాంటి బోధనలు ఉంటే ఎంత భాగుండేదో?. "

మరొ మహిళ ఇట్లు తెల్పిరి: మహిళల హక్కులను గూర్చి జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ఎంతో భాగా ప్రసంగించారు. ఇతర దేశాలలో మహిళల హక్కులను హరించివేస్తున్నారు.

ఇలాంటి ఉదాహరణలు అనేకముగా గలవు.

అదే విధముగా మన కార్యక్రమాలన్నియు ప్రేస్& మీడియా ద్వారా ప్రసారం చేయబడినవి. మస్జిద్ బైతుల్ ఆఫియత్ ప్రారంభోత్సవంను గూర్చి ఒక జాతీయ టీ.వి చానల్ మరియు ఉర్దూ వార్త పత్రికలు అధికముగా వార్తలు ప్రచురించాయి. ఈ జాతీయ టీ.వి చానల్‌ను వీక్షించేవారు 22, 23 లక్షల వరకు ఉంటారు చెప్పుకొచ్చారు.

అదే విధముగా అగిన్ బర్గ్‌లో గల బైఅతున్నుస్రత్ మస్జిద్ ప్రారంభోత్సవంలో మూడు టీ.వి చానల్స్ నాలుగు రేడియో చానల్స్,18 వార్త పత్రికల వారు వార్తలను ప్రచురించి ప్రసారం చేయడమైనది. ఇది చాలా పెద్ద పట్టణం. ఆ రేడియో చానల్స్ మరియు వార్త పత్రికల ద్వారా సుమారు 3 కోట్ల ప్రజానికానికి జమాఅత్ సందేశం చేరినది.

మరల జర్మనీకి చెందిన రెండు పట్టణాలు, రోహిన్ హాం మరియు మార్గ్‌బర్గ్‌లలో మస్జిద్‌లకు శంకుస్థాపన చేయడమైనది. ఇక్కడ టీ.వి చానల్స్ మరియు 22 వార్త పత్రికల వారు వార్తలను ప్రసారం చేశాయి.టీ.వి చానల్ మరియు పత్రికల ద్వార సుమారు 2 కోట్ల ప్రజానికం వరకు సందేశం చేరినది.

మస్జీద్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను మీడియా చాలా వరకు ప్రసారం చేశాయి. వీటిలో అనేక రకాల టీ.వి చానల్స్, వార్త పత్రికలు కలసి మొత్తము 54 వరకు ఉండగా, అవన్నియు 134 వార్త కథనాలను ప్రసారం చేశాయి. ఆ వార్త కథనాల ప్రకారం బహుశా 39 మిలియన్స్ ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరినది.

అల్లాహ్ తాలా అనుగ్రహము వలన జర్మని జమాఅత్‌లో ప్రచార శాఖ ఎంతో ఉత్సాహాముగా పని చేయుచున్నది. ఇతర శాఖలు కూడ సంవత్సరమంతయు తమ పనులను చక్కబెట్టుకుంటాయి. ఎంతో చక్కగా పని చేస్తున్నాయి. వారు చేసే ప్రచార కార్యక్రమాల ద్వారా అల్లాహ్ తాలా అనుగ్రహము వలన కొన్ని వందల మంది ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరుతుంది. అందుకు గల కారణం అక్కడ వ్యతిరేకత కూడ గలదు. ప్రత్యేకించి

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 30 NOV - 2023 Issue No. 48

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఈ వ్యతిరేకత తూర్పు జర్మనీలో రోజు రోజుకు పెరుగుతుంది. అయినా కూడ మనము మన సందేశాన్ని వ్యాపింపజేయుటకు ప్రయత్నించాలి. తమ బాధ్యతలను నిర్వర్తించాలి. (ఇన్షా అల్లాహ్)

నేను పర్యటనలకు వెళ్లినచో ఏ దేశ పర్యటనకు వెళ్ళుతుంటానో ఆ దేశంను గూర్చి తెల్పుచుంటాను. ఇక్కడా యు.కేలో కూడ అల్లాహ్ తాలా కృపవలన ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ప్రత్యేకించి ఈ దేశంలో ఎక్కడికి వెళ్ళనందున ఈ దేశ పరిస్థితులను గూర్చి చెప్పటం జరుగదు. అందుకే బహుశా కొందరికి ఇక్కడ ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడడం లేదనే ఆలోచన వచ్చును. వాస్తవానికి ఇక్కడ కూడ విస్తృత స్థాయిలో ఇక్కడ ప్రచారం జరుగుతంది. స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను వ్యాపింపజేయడం జరుగుతుంది. ఇందుకై అనేక శాఖలు పని చేయుచున్నాయి. జమాఅత్ యొక్క ప్రచార శాఖ చాలా ప్రణాళిక బద్ధముగా తమ బాధ్యతలను నెరవేర్చడం జరుగుతుంది.

ప్రత్యేకించి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి ఆంగ్ల రచన లైఫ్ ఆఫ్ ముహమ్మద్ పుస్తకమును యు.కేలో అధికముగా పంచిపెట్టడం జరుగినది. ప్రజల వరకు ఈ పుస్తకం చేరుకున్నది. ఈ కార్యక్రమములో అన్సారుల్లా వారు చాలా వరకు కృషి చేసారు. అదే విధముగా ఇతర పుస్తకాలను కూడ పంచిపెట్టడం జరిగినది. ఇక్కడి ప్రజలకు కూడ జమాఅత్ అహ్మదియ్య పరిచయం విస్తృత స్థాయిలో చేయడం జరిగినది. ఇక్కడ నిర్వహించబడుచున్న జాతీయ స్థాయి సమావేశాల వలన కూడ ప్రపంచములో అధిక శాతం ప్రజలకు జమాఅత్ పరిచయం జరుగుతుంది. కావున ఇక్కడి అహ్మదీ యువకులు ఇతర దేశాల కార్యక్రమాలను పదే పదే చూడడం వలన బహుశా ఇక్కడ ప్రచారం జరగడం లేదని భావించరాదు.

ఇక్కడి ప్రజల మనోభావాలను, వారి అభిప్రాయాలను కూడ మీ ముందు వివరించెదను.

ఒక చర్చికి చెందిన వార్డన్ మన శాంతి సదస్సు కార్యక్రమములో పాల్గొని ఇట్లనిరి: " ఇది ఎంతో ఆకర్షనీయమైనది, చాలా భాగా యున్నది. నేటి సమాజంకు కావలసిన ఐక్యతను ఈ సమావేశం కల్పిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు తమ ప్రసంగంలో వివిధ ధర్మలలో కలసియున్న విషయాలను పరస్పరం చర్చించుకోవాలని తెలుపే పవిత్ర ఖుర్ఆన్ సూక్తిని వివరించిరి. ఈ సూక్తి ఎంతో స్ఫూర్తినిచ్చినది. ఇది ఆచరణయోగ్యమైన అంశం. ఇందులో ధార్మికేతరులను కూడ పాల్గొనునట్లు చేయవచ్చును. నేడే నాకు ఇస్లాం మరియు క్రైస్తవ ధర్మములో గల బేధము తెలసివచ్చినది. అంతేగాకా ఆరాధనలతో నాటు మానవ సేవ కార్యక్రమాలను నిర్వహించాలి. మానవ సేవ లేనిదే మన ఆరాధనలు మనకు ఎలాంటి ప్రతిఫలమును అందించవు.

మరొక నర్స్ ఫినో గారిట్లు తెల్పిరి: 'జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ప్రపంచీకులు ఇస్లాం ధర్మమును సరిగా అర్థం చేసుకోలేదని, అందువలనే ఉగ్ర వాదులు, ఉగ్ర సంస్థలు ఇస్లాం నామముపై పుట్టుకొచ్చాయని నిరూపించడం నాకు ఎంతగానో నచ్చినది. అంతేగాకా లండన్‌లో జరిగిన ఉగ్రదాడిని జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ఖండించడం నాకు ఎంతగానో నచ్చినది. "

మరొక వ్యక్తి తన అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: " కొన్ని రోజుల క్రితం లండన్‌లో జరిగిన ఉగ్రదాడికి ఇస్లాంకు ఎలాంటి సంబంధము లేదని వారు తమ ప్రసంగంలో తెల్పిరి, అది కేవలం ఒక వ్యక్తిగత విషయం మాత్రమే. పైగా వారు శాంతియుత ధర్మము ముసుగులో ఈ దాడులు చేస్తున్నారు. అంతేగాకా ఆ ఉగ్రదాడికి పాల్పడినది ఒక పిచ్చివాడని తెలినది. వాస్తవానికి అతడు ముస్లిం కూడ కాదు."

మరిక అతిథి (జీ.పి) మరియు ఒక చర్చికి అధ్యక్షుడైన అతిథి ఇట్లు తెల్పిరి: నేను విన్న ప్రసంగము ప్రపంచానికి ఒక దిశా నిర్దేశం సూచించు ప్రసంగం అది. ఆ ప్రసంగం ద్వారా ఇస్లాం శాంతియుతమైన ఒక గొప్ప ధర్మమమని కూడ వారు నిరూపించిరి. పరస్పర సంభాషణలు కొనసాగించుటకు ఇలాంటి సందేశం ఎంతో ఉత్తమమైనది. "

ఒక కంపనీకి చెందిన డైరక్టర్ గారు మన కార్యములో పాల్గొనిరి: వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: " నేను ఒకసారి మీ నాలుగవ ఖలీఫా గారిని కలుసుకుంటిని. అందుకే మీ జమాఅత్‌ను గూర్చిన కొంత వివరణను నేను సేకరించాను. నేడు కూడ నేను అలాంటి ప్రసంగమునే విన్నాను. వారు తమ ప్రసంగంలో అన్ని కారణాలకు ముస్లింలనుగాని ఇస్లాం ధర్మమును గాని నిందించరాదని తెల్పిరి. నేడు పశ్చిమ దేశాలను చూసినచో వారే ఆయధాలను అమ్మకం పెట్టారు. ఖలీఫా గారు ఈ విషయంను చర్చించడం కూడ నాకు ఎంతగానో నచ్చినది. అంతేగాకా వారు తమ భావోద్వేగములను అదుపులో పెట్టుకోలేక మనము మన తరువాత తరాల వారికి శాంతియుతమైన ప్రపంచాని, సమాజాన్ని అందించాలి.

నేడు ప్రపంచ పరిస్థితులు చాలా వేగముగా చెడిపోతున్న విషయాన్ని జమాఅత్ ప్రజలకు వివరించ దలిచాను. కావున చాలా అధికముగా దుఆలు చేయగలరు. శక్తివంతమైన దేశాలు, బలహీనమైన దేశాలు రెండు యుద్ధపు మత్తులో తూలలాడుచున్నాయి. ఆయా దేశాల రాజకీయ నాయకులు, అన్వేషణ పరులు, నాయకులు, మూడవ ప్రపంచ యుద్ధం ఎందుకు సంభవిస్తుందని ఊహ ప్రపంచములో తేలియాడేవారు. కాని నేడు వారు కూడ మూడవ ప్రపంచ యుద్ధానికి అన్నిరకాలుగా ఏర్పాట్లు జరుగుచున్నవని ఆందోళన చెందుచున్నారు. అమేరికా, కోరియాల మధ్య మాటల యుద్ధం ప్రారంభమైనది. ఇరు దేశాలు యుద్ధానికి హెచ్చరికలు కూడ చేస్తున్నాయి. వారి సమస్యను పరిష్కరించి యుద్ధాన్ని నిలుపుటకు చైనా తన వంతు ప్రయత్నము చేయుచున్నది. అదే విధముగా ముస్లిం నాయకులు కూడ దౌర్జన్యమునకు పాల్పడుచున్నారు. ఇక్కడ కూడ వర్గాలు ఏర్పడుచున్నవి. యుద్ధ వాతవరణం విశృతమవుచున్నది. అల్లాహ్ తాలా వారికి జ్ఞానాన్ని ప్రసాదించాలని దుఆ చేయగలరు. అదే విధముగా మూడవ ప్రపంచపు యుద్ధపు చెడు ప్రభావం నుండి రక్షించుకొనుటకు హజ్రత్ ఖలాఫతుల్ మసీహ్ రాబేహ్ (ర) తయారు చేసిన హోమియోపతి మందును జమాఅత్ సభ్యులు తక్కువ తక్కువగా ఆరు వారాల వరకు వాడవలెను. ఒక వారం ఒక మందు, మరో వారం మరో మందును వాడవలెను. కార్సినసీన్ మరియు రేడియం బ్రోమైడ్ హోమియోపతి మందులు. ఇందుకు పూర్తి వివరణతో కూడిన ప్రకటణ కూడ అతి త్వరలో వెలువడును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఎంతో మంది అతిథుల అభిప్రాయాలను వెల్లడిస్తూ ఇట్లు తెల్పిరి: మీడియా ద్వారా విశృత స్థాయిలో శాంతి సదస్సును గూర్చి, ఇస్లాం ప్రచారంను గూర్చి అధికముగా ప్రసారాలు చేయబడినాయి. సామాజిక మాధ్యమాల ద్వార కూడ సుమారు 3.8 మిలియన్ల ప్రజల వరకు జమాఅత్ సందేశం అందినది. ఏ విధముగానైతే జమాఅత్ సందేశం విశృత స్థాయిలో వ్యాపించుచున్నదో అంతే అధికముగా మనకు వ్యతిరేకత కూడ ఎదురవుచున్నది. ప్రత్యేకించి ముస్లిం దేశాలలో మనకు అధికముగా వ్యతిరేకత ఎదురవుచున్నది. దీవులలో నివసించుచున్న అహ్మదీయులకు కూడ గత కొన్ని నెలల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురవుచున్నది. ఈ వ్యతిరేకత పెరుగుచూ పోవుచున్నది. వారి కోసం దుఆ చేయగలరు.

దీవులలో నివసిస్తున్న అహ్మదీయుల కోసం, పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం, అదే విధముగా ప్రపంచములో అహ్మదీయులందరి కోసం అల్లాహ్ తాలా అందరిని రక్షించాలని దుఆలు చేయగలరు. ప్రత్యేకించి దీవులలో నివాసం ఉంటున్న అహ్మదీయుల కోసం వీరు బైఅత్ చేసి చాలా కాలం కాలేదు. అల్లాహ్ తాలా వారికి పటిష్టమైన విశ్వాసంను చేకూర్చాలని, వారి కష్టాలను త్వరగా దూరం చేయాలని దుఆ చేయగలరు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz